విశాలాంధ్ర

ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

బుధవారం 23 ఏప్రిల్ 2025 8 పేజీలు

ప్రపంచ ఉద్యమ మార్గదర్శి వి.ఐ లెనిన్

ఘనంగా లెనిన్ 155వ జయంతి

విశాలాంధ్ర-ఏలూరు: ప్రపంచ ఉద్యమ మార్గదర్శి వి.ఐ. లెనిన్ అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్ కొనియాడారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఏలూరు ఏరియా సమితి ఆధ్వర్యంలో విఐ లెనిన్ 155వ

జయంతి ఆర్ ఆర్ పేట స్ఫూర్తి భవన్‌లో ఉప్పులూరి హేమ శంకర్ అధ్యక్షతన జరిగింది. లెనిన్ చిత్రపటానికి డేగా ప్రభాకర్, జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ లెనిన్ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. డేగా ప్రభాకర్ మాట్లాడుతూ ప్రకృతి సహజ సిద్ధంగా మనిషి పుట్టుక మరణం సహజమని కానీ కొంతమంది మరణించినప్పటికీ ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచి ఉంటారని అన్నారు. అటువంటి గొప్ప వ్యక్తి విఐ లెనిన్ అని కొనియాడారు. లెనిన్ మరణించి శతాబ్ద కాలం గడిచినప్పటికీ నేటికీ ప్రపంచ దేశాల్లో లెనిన్ 155వ జయంతిని ఘనంగా నిర్వహిస్తూ కోట్లాదిమంది ప్రజలు ఆయన చూపిన మార్గంలో పయస్తామని ప్రతిజ్ఞ చేస్తున్నారని అందుకు లెనిన్ ప్రజల పక్షాన నిలబడి వారి కోసం చేసిన పోరాటాలు, ఉద్యమాలే కారణమని తెలిపారు. లెనిన్ రష్యాలో తీసుకువచ్చిన విప్లవం ప్రపంచ కార్మిక వర్గానికి దిక్సూచిలా నిలిచిందని తెలిపారు. సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ కార్మిక వర్గ పునాదులపై శ్రామికులను అధికారం లోకి తీసుకురావడానికి అవిశ్రాంతంగా లెనిన్ కృషి చేశారని కొనియాడారు.

1917లో రష్యాలో కార్మికుల సారథ్యంలో అసమానతలు లేని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో లెనిన్ విశేష కృషి చేశారని, తదనంతరం ప్రపంచంలోనే అనేక దేశాలలో జరుగుతున్న ఉద్యమాలకు అక్టోబర్ సోషలిస్టు విప్లవం నాంది పలికిందని కొనియాడారు. సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వి.ఐ లెనిన్ చేసిన పోరాటం అనేక దేశాలకు స్ఫూర్తినిచ్చిందని అందులో భాగంగానే 1925 డిసెంబర్ 26న భారతదేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటు చేయబడిందని గుర్తు చేశారు. ఆనాటి నుండి భారతదేశ స్వతంత్ర ఉద్యమం కోసం అనేక పోరాటాలను భారత కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిందని తెలిపారు. స్వాతంత్ర్యం అనంతరం బ్యాంకుల జాతీయకరణ చేయాలని, రాజాభరణాల రద్దు,దున్నేవాడికి భూమి కావాలని,భూ సంస్కరణలు అమలు కొరకు పోరాడి వేలాది ఎకరాల భూమిని పేదలకు పంచిపెట్టడంలో కమ్యూనిస్టు పార్టీ ఎనలేని కృషి చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఏలూరు ఏరియా సమితి సహాయ కార్యదర్శి కురెళ్ళ వరప్రసాద్, ఏరియా కార్యవర్గ సభ్యురాలు మావూరి విజయ, కొల్లూరి సుధారాణి,ఏలూరు జిల్లా సమితి సభ్యులు భజంత్రీ శ్రీనివాసరావు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే, ఏలూరు నగర కార్యదర్శి ఎ.అప్పలరాజు, ఏఐటీయూసీ నాయకులు పల్లెం కిషోర్,గొర్లి స్వాతి,ఉప్పులూరి లక్ష్మి,భవాని, మెకానికల్ యూనియన్ నాయకులు కాటూరి శ్రీధర్,బేతా శంకర్ యర్రా వెంకటేశ్వరరావు కనకం జగన్మోహనరావు, మూర్తి, ఏఐటీయూసీ సభ్యులు జగన్నాధరావు తదితరులు పాల్గొన్నారు.

భీమవరం: శ్రమదోపిడీ, ఆర్థిక, అసమానతలు లేని సమసమాజ నిర్మాణమే లక్ష్యంగా విప్లవోద్యమాన్ని నిర్మించి రష్యాలో తొలి శ్రామిక రాజ్యాన్ని నెలకొల్పిన గొప్ప సోషలిస్టు విప్లవకారుడు లెనిన్ ఆశయ సాధనకు అందరూ

పునరంకితం కావాలని సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు పిలుపునిచ్చారు. సోషలిస్టు విప్లవకారుడు వి.ఐ.లెనిన్ 155వ ▶మిగతా 2లో..

గర్భిణులు పోషకాహారం తీసుకోవాలి

కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్

విశాలాంధ్ర - కాకినాడ : మహిళలు గర్భధారణ సమయం నుంచి మొదటి వెయ్యిరోజులు సంరక్షణపై పూర్తి శ్రద్ధ వహించాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయం విధాన గౌతమి సమావేశ మందిరంలో మహిళాభి వృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన

పోషకాహార పక్షోత్సవం కార్యక్రమానికి కలెక్టర్ షణ్మోహన్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన ▶మిగతా 2లో..

నిర్వాసితుల కాలనీల్లో ప్రత్యేక జాబ్‌మేళాలు

- రానున్న విద్యా సంవత్సరం నుంచి తల్లికి వందనంకు రూ. 9,600 కోట్లు అందజేత

రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

విశాలాంధ్ర -బుట్టాయిగూడెం : నిర్వాసిత కుటుంబాల్లో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేకజాబ్ మేళాలు నిర్వహిస్తామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. మంగళవారం రౌతుగూడెం నిర్వాసితుల

కాలనీని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి అందించడంతోపాటు వారి జీవనానికి అవసరమైన రేషన్ కూడా అందిస్తున్నామన్నారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు ముందుకు వస్తే పరిశ్రమల ఏర్పాటుకు చేయూతనిస్తామన్నారు. ప్రాజెక్ట్ మూలంగా 379 గ్రామాలు ముంపునకు గురవుతున్నాయని, ఇందుకోసం నిర్వాసితులకు రూ. 4,853 కోట్లు పరిహారం అందించామన్నారు. ప్రాజెక్ట్ కోసం తమ భూములు త్యాగంచేసిన నిర్వాసితులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని స్పష్టం చేశారు. కాలనీల్లో 5 సంవత్సరాలు దాటి పాడైన ఇళ్లకు మరమ్మతులు చేపట్టేందుకు సర్వేచేసి వివరాలు ప్రతిపాదిస్తే మరమ్మతులకు చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతినెలా ఎన్‌టిఆర్ భరోసా కింద రూ. 2,700 కోట్ల రూపాయలు 63 లక్షల మందికి పెన్షన్లుగా అందిస్తున్నామన్నారు. రానున్న విద్యాసంవత్సరం నుంచి ▶మిగతా 2లో..

అబ్బురపరిచిన విపత్తుల నిర్వహణ మాక్‌డ్రిల్

ఆకట్టుకున్న ఎస్‌డిఆర్‌ఎఫ్ రక్షణ చర్యలు

విశాలాంధ్ర - సీతానగరం: విపత్తుల నిర్వహణ మాక్ డ్రిల్ విన్యాసాలు అబ్బురపరిచాయి. మండలంలో ములకల్లంక గ్రామంలో మంగళవారం జిల్లా స్థాయి విపత్తుల నిర్వహణ మాక్ డ్రిల్ ను నోడల్ అధికారి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇన్సిడెంట్ కమాండర్ తహసిల్దార్ ఎ. శ్రీనివాస్ వ్యవహరించగా రాజ మహేంద్రవరం సబ్ కలెక్టర్ కృష్ణ నాయక్ ముఖ్య అతిథిగా నిర్వహించారు. ఈ మాక్ డ్రిల్ ద్వారా ఏదైనా విపత్కర పరిస్థితులు ఏర్పడినప్పుడు ప్రజలను ఏ విధంగా కాపాడుతారో ప్రజలకు కళ్ళకు కట్టినట్టు చేసి చూపించారు. దీనిలో ముందుగా ఒక భవనం కూలి పోయినప్పుడు ఎస్ డి ఆర్ ఎఫ్ కమాండర్ ఎం. నాగేంద్ర రావు ఆదేశాల మేరకు ఎమ్ ఏ యు స్వామి తన రెస్క్యూ

టీమ్ తో శిథిలమైన భవనంలో క్షతగాత్రులను ఏ విధంగా రక్షించాలో చేసి చూపించారు. కాలిపోతున్న ఇంటి నుండి ప్రజలను అగ్ని మాపక సిబ్బంది ఏ విధంగా రక్షిస్తారో చూపారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ అనుకోని ప్రకృతి విపత్తులు సంభవించి నప్పుడు ప్రజలను ఏ విధంగా రక్షించాలో, ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ▶మిగతా 2లో..

అందరికీ ఇళ్లు జీవో వెంటనే అమలు చేయాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు

విశాలాంధ్ర -భీమవరం: హౌస్ ఫర్ ఆల్ అంటూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీఓ నంబరు 23/2025 ఎప్పటి నుంచి అమలు చేస్తారో స్పష్టం చేయాలని సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇళ్ళ స్థలాలు ఇస్తామని ఇచ్చిన జీఓ 23 తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో మంగళవారం తహశీల్ధార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి డిమాండ్స్‌తో కూడిన వినతిపత్రాన్ని, ఇళ్ళ స్థలాల వ్యక్తిగత అర్జీలు డిప్యూటీ తహసీల్దార్ ఇ.నాగార్జునకు అందజేశారు. ఈ సందర్భంగా భీమారావు మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు ఇళ్ళ స్థలాలిచ్చి పేదల సొంత ఇంటి కల నెరవేరుస్తాం అన్న

హామీ ఎప్పటికి అమలు చేస్తారో చెప్పాలని డిమాండ్ చేసారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి పది మాసాలు అవుతుందని కాల యాపన లేకుండా తక్షణమే పేదలకు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు, ఎం.సీతారాంప్రసాద్, చేతి వృత్తిదారుల సమాఖ్య నాయకులు ఖాన్ భాషా తదితరులు నాయకత్వం వహించారు. పెద్ద సంఖ్యలో అర్జీదారులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో వాహనం నడిపిన వ్యక్తికి జరిమానా

విశాలాంధ్ర- భీమవరం టౌన్: భీమవరం వన్ టౌన్ ఏరియాలో మద్యం తాగి వాహనం నడిపిన కేసులో భీమవరం కి చెందిన నెలపర్తి ప్రెక్షిన్ అనే వ్యక్తిని వన్ టౌన్ పోలీసులు మంగళవారం స్పెషల్ జ్యుడిషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా మెజిస్ట్రేట్ ఎం వి ఎన్ రాజారావు ఆ వ్యక్తికి పదివేల రూపాయలు జరిమానా విధించారని పోలీసులు ఒక ప్రకటనలో తెలిపారు.

ఆరోగ్య సేవలను అప్‌లోడ్ చేయాలి

విశాలాంధ్ర - కలిదిండి: ప్రజలకు వైద్య సిబ్బంది అందించిన ఆరోగ్య సేవలు అప్‌లోడ్ చేయాలని కోరుకొల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు ధీరజ్ కుమార్ వైద్య సిబ్బందికి సూచించారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని వైద్య సిబ్బందికి హెల్త్ మేనేజ్మెంట్ ఇంఫ్రాస్ట్రక్చర్ సిస్టంలో అప్ లోడ్ పై అవగా హన కల్పిం చారు. గర్భిణీ లకు చిన్నపిల్ల లకు ఎలాంటి సేవలను అందించారు వంటి వివరాలను ఆర్సిహెచ్ పోస్టల్‌లో నమోదు చేయాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, గ్రామాలలో ప్రజలకు చేసిన ఆరోగ్య సేవలు ఎప్పటికప్పుడు హెచ్ ఎం ఐ ఎస్ ఫార్మేట్ లలో నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కలిదిండి, కోరుకొల్లు, మూలలంక పీ హెచ్సిసి వైద్యులు హేమంత్, ఎస్కే అబ్రర్ ఉస్మాన్, నస్రీనా, సి హెచ్ ఓ కృష్ణ కిషోర్, ఏఎన్ఎంలు, పిహెచ్సిసిల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

విశాలాంధ్ర - పాలకోడేరు: పౌష్టికాహార పక్షోత్సవంలో భాగంగా మంగళవారం పాల కోడేరు మండలం గొల్లల కోడేరు అంగన్వాడి కేంద్రంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ పార్వతి మాట్లాడుతూ నేడు ఎక్కువగా ఫోన్‌లు చూడడం, పిల్లలకు కూడా అవే చూపించడం వల్ల వారికి శారీరక వ్యాయామం, తగినంత ఉండడం లేదు కాబట్టి అవి తగ్గించాలన్నారు. బయట ఆటలు, శారీరక వ్యాయామం చేయడం,వంటి వాటి పట్ల శ్రద్ధ వహించాలని అన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆయుష్ డాక్టర్ శ్రీరామ్ మాట్లాడుతూ పిల్లల్లో ఊబకాయం తగ్గించడం పట్ల తల్లులు ఏ విధమైన ఆహారం ఇవ్వాలి, ఏమేమి జాగ్రత్తలు తీసుకోవాలో తెలియజేసారు. ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి, అంగన్వాడి టీచర్లు విజయలక్ష్మి, అనంతలక్ష్మి, సీతామహా లక్ష్మి, రూత్ మేరీ తల్లులు తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎస్పీ

విశాలాంధ్ర-మండవల్లి: మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మండవల్లి మండలం లోగుమ్మడి ప్రధాన సెంటర్లో మంగళవారం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎస్పీ కె పి ఎస్ కిషోర్ ప్రారంభించారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ మంచి పనులు చేస్తూ సమాజంలో ఆపన్నులకు చేయూత అందిస్తుందని తెలిపారు. అనంతరం మండవల్లి పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీల్లో భాగంగా రికార్డులు పరిశీలించి స్టేషన్ లో క్రైమ్ తగ్గించడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారనేది అడిగి తెలుసుకున్నారు. సిబ్బందికి హెల్మెట్లు పంపిణీ చేస్తూ శిరస్త్రాణం ప్రతి ఒక్కరూ ధరించాలని, ధరించని వాళ్ల పోలీసులైనా సరే అపరాధ రుసుము విధించాలని ఆదేశించారు. అనంతరం పులపర్రు గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామస్తులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు కార్యక్రమంలో డిఎస్పి డి.శ్రావణ్ కుమార్, సీఐ వి.రవికుమార్, మండవల్లి ఎస్ఐ సిహెచ్ ఎస్ రామచంద్రరావు, ముదినేపల్లి ఎస్సై వీరభద్రరావు, కైకలూరు మనవతా అధ్యక్షులు కొండ్రెడ్డి చిట్టెమ్మ, కొండేటి సత్యనారాయణ, మండవల్లి మానవతా అధ్యక్షులు గుడివాడ గణేష్, గుర్రం శ్యామ్ కుమార్, తలారి వేణుగోపాలరావు, విశాల్, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

మాక్‌డ్రిల్ (1వ పేజీ తరువాయి)

తెలుసుకోవడానికి ఈ ప్రకృతి విపత్తుల మాక్ డ్రిల్ ను ఏర్పాటు చేశామన్నారు.

సబ్ కలెక్టర్

కృష్ణ నాయక్ మాట్లాడుతూ ప్రజలు కూడా ప్రకృతి విపత్తుల సంభవించినప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవడంపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎస్ పిలు శ్రీకాంత్, డి వి ఆర్ కే కుమార్, అడిషనల్ డి ఎమ్ హెచ్ ఓ వసుంధర, సిఐ సత్య కిషోర్, ఎంపిడిఓ భారతి, మత్య శాఖ జేడి ఎన్.నిర్మలా కుమారి, ఎఫ్ డి ఓలు గణేష్, బ్రహ్మానందం, జిల్లా, మండల స్థాయి అధికారులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

జాబ్‌మేళాలు (1వ పేజీ తరువాయి)

తల్లికి వందనం కింద రూ. 9,600 కోట్లు అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ సౌరబ్ గౌర్, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, ఐటిడిఏ పివో రాములు నాయక్, ఉంగుటూరు శాసన సభ్యులు పత్సమట్ల ధర్మరాజు, ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్, ఆర్ టిసి జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, ఆర్డిఓ ఎం.వి. రమణ, తహశీల్దారు అచ్యుత్, జనసేన నాయకులు కొటికలపూడి గోవిందరాజు, కరాటం సాయి, గడ్డమనుగు రవి,స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారం (1వ పేజీ తరువాయి)

మాట్లాడుతూ మహిళలు గర్భధారణ సమయంలో పౌష్టికాహారం తీసుకోవాలని, కనీసం నాలుగు సార్లు వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు తప్పనిసరిగా తీసుకోవాలని తగినంత విశ్రాంతి తీసుకోవడం, మానసికంగా ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉండటం ద్వారా గర్భిణీ మానసిక ఆరోగ్యం బిడ్డ ఆరోగ్యంపై ప్రభావం చూపిస్తుందని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. విజయ కుమారి మాట్లాడుతూ ఏప్రిల్ 8 నుంచి 22 వరకు పౌష్టికాహార పక్షోత్సవ కార్యక్రమాలు వివిధ శాఖల సమన్వయంతో గ్రామ/గ్రామాన, పట్టణాల్లో, వార్డుల్లో ప్రతి పాఠశాలలో కార్యక్రమాలు నిర్వహించినట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం "ప్రతి ఒక్కరికి పౌష్టికాహారం నినాదంతో ప్రజలను చైతన్య వంతులను చేసేందుకు జిల్లా, మండల, గ్రామస్థాయిలలో కార్యక్రమాన్ని చేపట్టామన్నారు.

జిల్లా వైద్యాధికారి డాక్టర్ జె. నరసింహ నాయక్ మాట్లాడుతూ పుట్టిన ప్రతిబిడ్డ 2.5 కేజీలు ఉండాలని తెలిపారు. తల్లి సరైన పోషకాహారం తీసుకోకపోయి నట్లయితే తక్కువ బరువుతో పిల్లలు పుట్టి అనారోగ్యానికి గురవుతారని అన్నారు. మెప్మా పీడీ ప్రియంవద మాట్లాడుతూ తల్లి మంచి ఆహారం తీసుకుంటేనే మంచి బిడ్డకు జన్మనిస్తుందని తద్వారా మంచి సమాజానికి దోహదపడతారని అన్నారు. ఈ సందర్భంగా హాజరైన 13 మంది గర్భిణీలకు సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమానికి సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ డి. నాగార్జున, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి కేవీ సుబ్బారావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ స్వర్ణలత, సిడిపిఓ టీడీఆర్ పద్మావతి, డీఆర్‌డిఏ ఏపీఎం అనిల్ కుమార్, సిడిపిఓలు, సూపర్ వైజర్లు, అంగన్వాడీ కార్య కర్తలు, సహాయకులు, ఆశా వర్కర్స్, తదితరులు విచ్చేశారు.

లెనిన్ (1వ పేజీ తరువాయి)

జయంతి సందర్భంగా మంగళవారం భీమవరం సీపీఐ జిల్లా కార్యాలయంలో లెనిన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా భీమారావు మాట్లాడుతూ రష్యాలో జార్ చక్రవర్తుల దోపిడీ, నియంత పాలనకు వ్యతిరేకంగా ఆ దేశ రైతాంగం, కార్మిక వర్గాన్ని ఏకం చేసి విప్లవోద్యమాన్ని నిర్మించి రష్యన్ ప్రజలను పట్టి పీడిస్తున్న జార్ ల నియంతపాలన అంతం చేసిన సోషలిస్టు విప్లవ యోధుడు లెనిన్ అన్నారు. లెనిన్ పోరాట స్ఫూర్తితో ఆర్థిక, సామాజిక అసమానతలు లేని సోషలిస్టు సమాజ నిర్మాణానికి నిరంతర కృషి సాగించాలని పేర్కొంటూ లెనిన్ కు నివాళు లర్పించారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు, ఎం. సీతారాం ప్రసాద్, ప్రజానాట్యమండలి నాయకుడు ఖాన్ భాషా లెనిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కామవరపుకోట: దోపిడీ లేని రాజ్యాంగాన్ని, సమ సమాజ నిర్మాణం కోసం వి.ఐ.లెనిన్ అహర్నిశలు కృషి చేశారని సీపీఐ మండల కార్యదర్శి టీవీఎస్ రాజు కొనియాడారు. అక్టోబర్ విప్లవ మహా నాయకుడు వి ఐ లెనిన్ 155 జయంతి సందర్భంగా మంగళవారం పట్టణ కార్యాలయంలో ఆయనకు ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా టీవీఎస్ రాజు మాట్లాడుతూ లెనిన్ ను స్ఫూర్తిగా తీసుకొని ఆయన ఆశయాలను అనుసరించాలని ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి గుద్దేటి సత్యనారాయణ, సహాయ కార్యదర్శి నల్లమోతుల శ్రీనివాసరావు,సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు చలా మాల శ్రీనివాసరావు, మీసుగుల దుర్గారావు,టి రాములమ్మ వై. స్వామి దాసు, తదితరులు పాల్గొని లెనిన్ కు ఘన నివాళులర్పించారు.

ఇరగవరం: సోషలిస్టు విప్లవకారుడు లెనిన్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని సీపీఐ జిల్లా సమితి సభ్యులు నామన వెంకటేశ్వర రావు పిలుపునిచ్చారు. సోషలిస్టు విప్లవకారుడు వి.ఐ.లెనిన్ 155వ జయంతి సందర్భంగా మంగళవారం తూర్పు విప్పర్రు

సీపీఐ కార్యాలయంలో లెనిన్ చిత్రపటానికి పార్టీ శ్రేణులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నామన మాట్లాడుతూ రష్యాలో జార్ చక్రవర్తుల దోపిడీ, నియంత పాలనకు వ్యతిరేకంగా ఆ దేశ రైతాంగం, కార్మిక వర్గాన్ని ఏకం చేసి విప్లవోద్యమాన్ని నిర్మించి రష్యన్ ప్రజలను పట్టి పీడిస్తున్న జార్ ల నియంతపాలన అంతం చేసిన సోషలిస్టు విప్లవ యోధుడు లెనిన్ అన్నారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు అద్దాల సత్యనారాయణ, గిద్ద సూర్యనారాయణ, కుడిపూడి వెంకటరెడ్డి, గుడిమెట్ల కోటేశ్వర రావు, బందెల నాగేశ్వర రావు, విప్పర్తి జయరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉండిలో ఏడవ పౌష్టికాహార పక్షోత్సవం

విశాలాంధ్ర- ఉండి : ఐసిడిఎస్ ఆకివీడు ప్రాజెక్టు ఉండి సెక్టర్ పరిధిలో ఉండి గ్రామపంచాయతీ పరిధిలోని వందవ అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడలో భాగంగా ఏడవ పౌష్టికాహార పక్షోత్సవం మంగళవారం జరిగింది. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా అంగన్వాడి సూపర్వైజర్ బాల కుమారి హాజరై మాట్లాడారు. కమ్యూనిటీలో టెలివిజన్, మొబైల్ ఫోన్ మొదలైన వాటితో గడిపే సమయాన్ని తగ్గించడం గురించి వివరించారు. గర్భిణీలకు, బాలింతలకు, కిశోర బాలికలకు, బహిరంగ ఆటలు లేదా కుటుంబ ఆధారిత శారీరక కార్యకలాపాలలో గడపటం వంటి అంశాలు బాల కుమారి వివరించారు. ఊబకాయం ఉన్న పిల్లలను గుర్తించటం వారి ఆరోగ్య పరిస్థితి మెరుగుపరిచేందుకు తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎన్.ఎం. అనూష, ఎమ్మె. ఎల్. టీ. శాంతి, ఆశ వర్కర్లు డి. కళ్యాణి, బి. సత్యవతి, అంగన్‌వాడీ టీచర్లు గడి కుసుమ, ఎం. ఝాన్సీ, పి. తవతమ్మ, ఇ. కనక లక్ష్మి, హెల్పర్ హేమ, గర్భిణీలు, బాలింతలు, కిశోర్ బాలికలు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రతిభను గుర్తించేందుకు ప్రదర్శనలు

విశాలాంధ్ర-లింగపాలెం: విద్యార్థులలో ఉన్న ప్రతిభను గుర్తించి వారికి ప్రోత్సాహం ఇవ్వాలని, అటువంటప్పుడు సమాజానికి మంచి పౌరులు తయారవుతారని ధర్మాజీగూడెం హోలీ ట్రినిటీ పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ కవిత అన్నారు. ఈ పాఠశాలలో చదివే విద్యార్థుల ప్రతిభను గుర్తించేందుకు టాలెంటెడ్ షోలు నిర్వ హించినట్టు తెలిపారు. ఆశన్నగూడెం, యడవల్లి, ధర్మాజీగూడెంలో విద్యార్థులతో ప్రతిభా ప్రదర్శనలు నిర్వహించారు.ఈ ప్రదర్శనలలో విద్యార్థులు తమకున్న ప్రతిభను ప్రదర్శించారు. వినూత్న రీతిలో ఇటువంటి కార్యక్రమాన్ని హోలీ ట్రినిటీ పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించటాన్ని పాఠశాలలో చదివే విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొని ఈ కార్యక్రమాన్ని అభినందించారు. మంగళవారం ధర్మాజీగూడెంలోని బస్టాండ్లో నిర్వహించిన విద్యార్థుల టాలెంట్ షోలో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పచ్చిరొట్ట విత్తనాలు సిద్ధం

విశాలాంధ్ర-లింగపాలెం: పచ్చిరొట్ట ఎరువులను పెంచడంలో రైతులు అవగాహన పెంచుకోవాలని లింగపాలెం మండల వ్యవసాయ శాఖ అధికారి మురళికృష్ణ తెలిపారు. పచ్చిరొట్ట పెంచేందుకు లింగపాలెం మండలంలో విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని అన్నారు. జనుము,పిల్లి పెసర, జీలుగు విత్తనాలను 50 శాతం సబ్సిడీపై రైతులకు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. పచ్చి రొట్టె ఎరువులు పెంచడం వల్ల వ్యవసాయ భూములు సారవంతంగా మారుతాయని తెలిపారు.విత్తనాలు కావలసిన రైతులు ఆధార్,పట్టాదారు పాస్ పుస్తకాల జిరాక్స్ తీసుకొని గ్రామాలలో ఉన్న వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

పోప్‌కు నివాళులు

విశాలాంధ్ర-లింగపాలెం: కథోలిక్ సంస్థల పోప్ ఫ్రాన్సిస్ మృతి చెందటంపై ధర్మాజీ గూడెంలోని హోలీ ట్రినిటీ కథోలిక్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ కవిత, ఉపాధ్యాయులు సిస్టర్ మెటిల్డా,లలిత, పద్మావతి తదితరులు సంతాపం తెలిపారు. పోప్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.పోప్ ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థనలు చేశారు.

కష్టపడి చదివి ఉన్నత స్థానాల్లో ఉండాలి : డీఈఓ

విశాలాంధ్ర- నూజివీడు టౌన్: విద్యార్థినీ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలను చేరుకోవాలని ఏలూరు జిల్లా విద్యాశాఖ అధికారిణి వెంకట లక్ష్మమ్మ అన్నారు. మంగళవారం మండలంలోని గొల్లపల్లి శ్రీ అన్నే రామకృష్ణయ్య ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నూతనంగా ఎలిమెంటరీ పాఠశాల నుండి ఉన్నత పాఠశాల ప్రవేశించిన విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. అనంతరం వంట ఏజెన్సీ నిర్వాహకులతో మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా హాజరు పట్టీలు, పాఠశాల ప్రాంగణాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధాన ఉపాధ్యాయులు పి.రవీంద్ర, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

విద్యాభివృద్ధిలో గ్రామీణ ప్రాంత కళాశాలల పాత్ర అభినందనీయం

విశాలాంధ్ర- నూజివీడు టౌన్: విద్యాభివృద్ధిలో గ్రామీణ ప్రాంత కళాశాల పాత్ర అభినందనీయమని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు. మంగళవారం ఆయన కార్యాలయంలో స్థానిక శ్రీ సిద్ధార్థ కళాశాల విద్యార్థిని అరవ మదునయ్ జేఈఈ మెయిన్స్ 2025లో 97.69 పర్సంటేజ్ సాధించగా అతనితోపాటు ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరంలో ఎంపీసీ గ్రూప్ లో 989 మార్కులు సాధించిన పి. ఆకాంక్ష, ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీలో 425 మార్కులు సాధించిన జి. పూజిత, ద్వితీయ సంవత్సరం సీఈసీలో 965 మార్కులు సాధించిన పి. వెంకన్న బాబులను మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సిద్ధార్థ కళాశాల డైరెక్టర్ గొల్లపూడి రవిబాబు, ప్రిన్సిపల్ జి. శ్రీమన్నారాయణ, టి. అనోజ్ కుమార్, ప్రభుత్వ ఆసుపత్రి డెవలప్మెంట్ కమిటీ మెంబర్ ఇళయరాజా, తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

విశాలాంధ్ర- పాలకోడేరు : పాలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పశ్చిమగోదావరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గీతాబాయి మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. ఆరోగ్య కేంద్రంలోని అణువణువు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఫార్మసీ, లేబరేటరీ, డెలివరీ రూమ్ పరిశీలించి పరిశుభ్రంగా ఉంచడం వల్ల సంతృప్తి వ్యక్తం చేసి సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హాస్పిటల్‌కు వచ్చిన రోగులకు ప్రేమతో మాట్లాడడం వల్ల సగం రోగం నయమవుతుందని, హాస్పిటల్ సిబ్బంది ప్రతి ఒక్కరి పట్ల ప్రేమను చూపాలని అన్నారు. ఆమె వెంట వైద్యాధికారి డాక్టర్ సిహెచ్ వి రంగం నాయుడు, డాక్టర్ లీల లక్ష్మి, సిహెచ్ఓ సత్యనారాయణ, పీహెచ్ఎన్ కుమారి, హెల్త్ సూపర్వైజర్లు, ఇతర వైద్య సిబ్బంది ఉన్నారు.

గోనెసంచుల కొరత రాకుండా చూడాలి

జాయింట్ కలెక్టర్ టి. రాహుల్‌కుమార్ రెడ్డి

విశాలాంధ్ర- ఉండి : ఉండి మండల పరిధిలోని యండగండి గ్రామంలోని రైతు సేవా కేంద్రాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆకస్మికంగా మంగళవారం సందర్శించారు. రైతులతో మాట్లాడుతూ రైతు సేవ కేంద్రం ద్వారా కొనుగోలు సక్రమంగా జరుగుతుందా, అధికారులు అందరూ మీకు సహకరిస్తున్నారా, ఏమైనా ఇబ్బందులు ఉంటే తెలపాలని అన్నారు. తేమ శాతమును రైతులతో కలిసి పరిశీలించారు. ప్రభుత్వం ద్వారా సేకరిస్తున్న ధాన్యం కొనుగోలు అన్ని బాగున్నాయని, అధికారులు సకాలంలో స్పందిస్తున్నారని రైతులు తెలిపారు. గోనె సంచుల కొరత ఉందని రైతులు జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకురాగా యండగండి సొసైటీ స్టాకను పరిశీలించారు. సంబంధిత రైస్ మిల్లర్లతో ఫోన్లో మాట్లాడారు. మిల్లుల వారీగా ట్యాగ్ చేసి అవసరమైన రైతులకు 20 వేలు గోనె సంచులను అందజేయా లని తహసీల్దార్, సొసైటీ అధికారులను ఆదేశించారు. డ్యామేజీ ఏమైనా ఉంటే వెంటనే రిఫర్ చేసి కొత్తవి తీసుకోవాలని సూచించారు. స్టాక్ రిజిస్టర్‌లను పరిశీలిం చారు. ఎంత స్టాకు తీసుకున్నాము, రైతులకు ఎంత అందజేస్తున్నాం రిజిస్టర్లలో నమోదు చేసుకోవాలని అన్నారు. జిల్లాలో రైతు సేవా కేంద్రాల ద్వారా 59 లక్షల గోనె సంచులు పంపిణీ చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కె.నాగార్జున, మండల వ్యవసాయ అధికారి బి.సంధ్య, ఎంఎల్ఓ వర్షిని, రైతు సేవా కేంద్రం సిబ్బంది, రైతులు, తదితరులు ఉన్నారు.

పుచ్చకాయల దుకాణాల్లో తనిఖీలు

విశాలాంధ్ర -భీమవరం: పట్టణంలో ప్రధాన పండ్లు హోల్ సేల్ పుచ్చకాయల దుకాణాల్లో జిల్లా ఆహార తనిఖీ అధికారి ఎ.ఎస్.రెడ్డి అధ్వర్యంలో అకస్మిక తనిఖీలు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ చదలవాడ నాగరాణి, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశాలతో పుచ్చకాయ దుకాణాల్లో వినియోగదారుల ఆధ్వర్యంలో తనిఖీలు చేశామని సదరు తనిఖీలో ఎటువంటి కల్తీ జరిగినట్లు కనిపించలేదని వినియోగదారులు ఎటువంటి అనుమానం లేకుండా పుచ్చకాయలు తినవచ్చని తెలిపారు. ఏమైనా అనుమానించదగ్గ సంఘటనలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు.

మేడే ఘనంగా నిర్వహించాలి

విశాలాంధ్ర- నూజివీడు టౌను: ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను ఘనంగా జరుపుకోవాలని ఏఐటియుసి స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ చలసాని వెంకట రామారావు కార్మిక వర్గాలకు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక అమర్ భవన్లో జరిగిన ఏఐటియుసి నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పిడికిలి బిగించి కార్మికుల హక్కుల రక్షణ కోసం మే డే రోజున ప్రతి కార్మిక సోదరుడు ప్రతిన బూ నాలన్నారు. మే 20వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మికులను, ఉద్యోగులను కోరారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులు ఒక్కొక్కటి కనుమరుగవుతుంటే వాటిని కాపాడవ లసిన ఆవశ్యత మనందరి పైన ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న పారిశ్రామిక విధానాలు, కార్మిక విధానాలు దేశ వ్యాప్తంగా ఆ వర్గాన్ని ఆందోళనకు గురిచేస్తున్నాయన్నారు. ఈ సమావేశంలో ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్షులు అక్కినేని రాజా, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చాట్ల పుల్లారావు, ఎఐటియుసి మూఠా యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు మాదిరెడ్డి శ్రీనివాసరావు, కోరుపెల్లి కృష్ణ,మూఠా యూనియన్ సహాయ కార్యదర్శి కోలా రామ్మూర్తి, కోరమండల్ పెయింట్స్ మూఠా యూనియన్ నాయకులు ఎం. పుల్లారావు, హెచ్ పి గ్యాస్ యూనియన్ నాయకులు వెంకటేశ్వరరావు, దుర్గారావు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి రాంబాబు, సివిల్ సప్లై మూఠా యూనియన్ నాయకులు క్రాంతికుమార్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర – గణపవరం: గణపవరం మండలం విద్యుత్ వినియోగదారులకు విజ్ఞప్తి బుధవారం 24 తేదీన గణపవరం మండలంలో పిప్పర సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న కేశవరం, పిప్పర, జల్లి కాకినాడ, అప్పన్నపేట, ముప్పర్తి పాడు, ముయ్యేరు, డి.కుముదవల్లి, కొమ్మర్రు, ఏ గోపవరం పరిధిలో ఉన్న వినియోగదారులందరికీ ఉదయం 07 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు కరెంటు అంతరాయం కలుగుతుందని తాడేపల్లిగూడెం విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె. నరసింహమూర్తి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

పిప్పర సబ్ స్టేషన్ మరమ్మతు నిమిత్తం, కొత్త లైన్లు నిమిత్తం పాత లైన్లు మరమ్మత్తులు నిమిత్తం విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని ఆయన అన్నారు. వినియోగదారులు అందరూ సహకరించాలని ఆయన కోరారు.

వాడవాడలా మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏలూరు జిల్లా కార్యదర్శి భజంత్రీ శ్రీనివాసరావు

విశాలాంధ్ర-ఏలూరు: జిల్లాలో మేడే కార్యక్రమాన్ని వాడవాడలా ఘనంగా నిర్వహించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఏలూరు జిల్లా కార్యదర్శి భజంత్రీ శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక స్ఫూర్తి భవనంలో ఏఐటీ యూసీ

జిల్లా కార్యాలయంలో బంగారు దుర్గాప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న భజంత్రీ శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్మిక రాజ్యం వచ్చినప్పుడే కార్మికులకు పూర్తిగా హక్కులను రక్షించుకోగలుగుతామని పటి ష్టంగా అమలు జరుగుతాయన్నారు. నరేంద్ర మోడీ అధికారం చేపట్టిన తర్వాత కార్మికులకు ద్రోహం చేసేలా కార్మిక చట్టాలన్నీ యజమానులకు అనుకూలంగా మారుస్తున్నారని ఇటువంటి కార్మిక వ్యతిరేక ప్రభుత్వానికి రాష్ట్రంలో కూటమిలో గల పార్టీలు దాసోహం అవుతున్నాయని విమర్శించారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నగర పాలక సంస్థలోని అన్ని డివిజన్లతో సహ జిల్లాలోని అన్ని ప్రాంతాలలో మున్సిపల్ కార్మికులు మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. మే డే పతాకావిష్కరణలు నిర్వహించాలన్నారు. యూనియన్ సభ్యులు మోటార్ సైకిల్ ర్యాలీగా బయలుదేరి సర్కిల్ కార్యాలయం దగ్గర వెళ్లాలని శ్రీనివాసరావు కోరారు.ఈ సమావేశంలో ఎ..ప్రసాదు, అంత రాజ్ లీల, ప్రసాద్,గోవాడ మల్లేశ్వరరావు, అల్లం పెద్దిరాజు, పేదారి వంశీ, బంగారు లోకేష్, సురేష్, బంగారు దేవేంద్ర ,తదితరులు పాల్గొన్నారు.

మేడే జయప్రదం చేయండి

ఏఐటీయూసీ జిల్లా సమితి పిలుపు

విశాలాంధ్ర-ఏలూరు: 139వ కార్మిక దినోత్సవం సందర్భంగా కార్మిక వాడలలో జెండా ఆవిష్కరణలు, సభలు, క్రీడా సాంస్కృతిక ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని ఏఐటీయూసీ జిల్లా సమితి పిలుపునిచ్చింది. మేడే క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ నిమిత్తం ఆర్ఆర్ పేట స్ఫూర్తి భవన్లో ఏఐటీయూసీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఏఐటియుసి ఏలూరు జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే, ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు, ఏలూరు ఏరియా కార్యదర్శి అప్పలరాజు, ఏఐటియుసి నాయకులు పల్లెం కిషోర్ మాట్లాడుతూ 1886లో చికాగో నగరంలో శ్రామికులు 8 గంటల పని హక్కు కోసం జరిగిన మహత్తరమైన పోరాటమే మేడే అని అన్నారు. ఆనాటి ఎనిమిది గంటల పని హక్కు పోరాటం,మేడే స్ఫూర్తితో ప్రపంచ వ్యాప్తంగా శ్రామికులు కార్మికులు అనేక వీరోచితమైన పోరాటాలు నిర్వహించి కార్మిక చట్టాలను సాధించుకున్నారని తెలిపారు. మేడే అంటే కేవలం కార్మికుల దీక్ష దినం మాత్రమే కాదని, సమస్త శ్రామిక ప్రజానీకం హక్కుల దినం అని గుర్తు చేశారు. అటువంటి మే డే సందర్భంగా ఏలూరులో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో క్రీడా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. దానిలో భాగంగా ఏప్రిల్ 26వ తేదీన ఆర్ఆర్ పేట, స్ఫూర్తి భవన్లో జిల్లా స్థాయి చెస్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఏ.ఐ.టి.యు.సి.నాయకులు భజంత్రీ శ్రీనివాసరావు, నాయకులు బి. జగన్నాధరావు, యర్రా వెంకటేశ్వర్లు, కె.జగన్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీనిధి లాడ్జిపై పోలీసుల మెరుపు దాడి

విశాలాంధ్ర -భీమవరం టౌన్ : భీమవరం టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి "శ్రీనిధి" లాడ్జిపై సోమవారం రాత్రి టూ టౌన్ పోలీసులు మెరుపు దాడి చేసి 18 మంది యువతీ యువకులను అదుపులోకి తీసుకున్నారు, దీనికి సంబంధించి టూ టౌన్ సీఐ కాళీ చరణ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీనిధి లాడ్జిపై అనేక పర్యాయాలు ఫిర్యాదులు వచ్చాయని విశ్వసనీయ సమాచారంతో సోమవారం రాత్రి అకస్మాత్తుగా దాడి చేయగా 18 మంది యువతీ యువకులను అదుపులోకి తీసుకుని కౌన్సిలింగ్ నిర్వహించామన్నారు. లాడ్జి ఓనర్ అయితం శ్రీను పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఈ దాడిలో పలువురు ఎస్సైలు, పోలీసులు పాల్గొన్నారు.

సాధారణ కాన్పులను ప్రోత్సహించాలి

విశాలాంధ్ర- జంగారెడ్డిగూడెం రూరల్: గర్భిణీలకు సాధారణ కాన్పులను ప్రోత్సహించాలని తాడువాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య నిపుణులు సౌజన్య అన్నారు. ఈ సందర్భంగా ఆమె విశాలాంధ్ర విలేకరితో మాట్లాడుతూ సాధారణ కాన్పుల వల్ల తల్లి త్వరగా కోలుకుంటుందని అన్నారు.

ఆసుపత్రిలో తక్కువ సమయం బస చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. తల్లి, బిడ్డ మధ్య తక్షణ పరిచయం ఉంటుందన్నారు. మత్తు, తద్వారా ఏర్పడే ఇబ్బందులు ఉండవన్నారు. ఇన్ఫెక్షన్ వంటి ఇబ్బందులు తక్కువగా ఉంటాయని పేర్కొన్నారు. కాన్పు జరిగిన మొదటి గంటలోనే తల్లిపాలు ఇవ్వొచ్చని తెలిపారు. సాధారణ కాన్పు అయితే ఆసుపత్రిలో 2,3 రోజుల కంటే ఎక్కువ ఉండవలసిన అవసరం లేదన్నారు .

ఉంగుటూరులో పోషణ పక్వాడా

విశాలాంధ్ర- ఉంగుటూరు : ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ఉంగుటూరు ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో మంగళవారం పోషణ పక్వాడా కార్యక్రమం నిర్వహించారు.

ప్రభుత్వ ఆయుర్వేద డాక్టర్ కస్తూరి శిరీష మాట్లాడుతూ సంపూర్ణ సమతుల ఆహారాన్ని తీసుకోవాలన్నారు. ఎదుగుదల సమయంలో ప్రోటీన్లు ఆవశ్యకత, ఆడపిల్లల్లో రక్త హీనత తగ్గించడానికి రాగి,నువ్వులు, మొదలైన ప్రకృత ఆహారం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కృష్ణ కుమారి, యోగ శిక్షకులు జయ, పీవీ పెద్దిరాజు, అంగన్వాడీ కార్యకర్తలు రావిపాటి అరుణ్ కుమారి, ,రత్నం, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

పాస్‌పోర్టు పోయినది

తాండ్ర నాగరాజు S/o. తాండ్ర అప్పారావు, డోర్‌నెం.3-51/1, వెంకటాపురం కాలనీ, రామాలయం వద్ద, కోరుకొల్లు, పాలకోడేరు మండలం, పిన్: 534209 ప॥గో॥జిల్లా., నాయొక్క ఒరిజినల్ పాస్‌పోర్టు నెం: **U1857564** ను ఒక పాలిథిన్ కవర్లో పెట్టుకుని **ది.25.01.2025** సం॥రం తేదిన ఉదయం 10 గం॥లకు మా ఇంటి వద్ద నుండి పాలకొల్లు మోటారు సైకిల్‌పై వెళ్ళుచుండగా లంకలకోడేరులో సదరు నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్ట్ పెట్టిన కవరు జారిపడి పోయినది. ఎంత వెదికినను దొరకలేదు. కావున ఎవరికైననూ దొరికిన ఎడల పైన తెలిపిన చిరునామాకు అందచేయగలరు.

చెట్ల కారణంగానే ఎస్ఎస్ ట్యాంక్ లీకేజీ

48 గంటల్లో పూర్తి ట్యాంక్ లీకేజీ అరికడతాం : పబ్లిక్ హెల్త్ ఈఎన్‌సి

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : దెందులూరు సమీపంలో ఉన్న ఏలూరు గోదావరి జలాల సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ గట్టుపై ఉన్న చెట్లు వేళ్ళు రివిటింగ్ లోపలకు చొచ్చుకుపోవడం కారణంగానే అడుగు వెడల్పున రంధ్రం ఏర్పడి లీకేజీ అవుతుందని 48 గంటల్లో పూర్తిగా లీకేజీని అరికడతామని పబ్లిక్ హెల్త్ ఈఎన్ సి మరియన్న అన్నారు. ఈ నెల 21వ తేదీ తెల్లవారుజాము నుండి ఎస్ఎస్ ట్యాంక్ నుండి వాటర్ లీకేజీ అవుతున్న సంగతి తెలిసిందే. విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య, మేయర్ నూర్జహాన్ పెదబాబు ఆదేశాలతో కమిషనర్ ఏ.భాను ప్రతాప్, ఎంఈ సురేంద్రబాబు లీకేజీ అరికట్టడానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టారు. వందలాది మంది కూలీలు, మున్సిపల్ సిబ్బంది, జెసిబిలు, ఇసుక, గ్రావెల్, పరదాలు, మొదలగు వాటిని ఉపయోగించి మంగళవారం తెల్లవారుజాము వరకు లీకేజీ ఉధృతిని పూర్తిగా తగ్గించారు. మంచినీటి సమస్య తీవ్రతను గుర్తించి పబ్లిక్ హెల్త్ ఈఎన్సీ మరియన్న, ఎస్ఈలు సుధాకర్, పాండు రంగారావులు

మంగళవారం ఎస్ఎస్ ట్యాంక్‌ను సందర్శించారు. లీకేజీని పరిశీలించిన అనంతరం ఈఎన్సి మరియన్న, ఎమ్మెల్యే బడేటి చంటి, మేయర్ నూర్జహాన్ మాట్లాడుతూ ఎస్ఎస్ ట్యాంకుకు ఎటువంటి ప్రమాదం లేదన్నారు. ఎస్ఎస్ ట్యాంకులో16 మీటర్ల లోతు నీళ్లు నిలువ ఉంచేవారని, ఇప్పుడు 15 మీటర్ల లోతు నీళ్లు నిల్వ ఉంచుకోవచ్చు అన్నారు. చుట్టూ ఉన్న చెట్లను వేళ్ళతో సహ తొలగించాలని సూచించారు. సుమారు వంద మంది కూలీలు షిఫ్టులు వారీగా 24 గంటలు రెండు రోజులు పని చేయాల్సి ఉంటుందన్నారు. రాజమండ్రి నుండి 20 మంది గజ ఈతగాళ్లను మూడు పడవలను కూడా రప్పిస్తున్నామన్నారు. ఈ పనులన్నీ 48 గంటల్లో పూర్తి చేసి లీకేజీని అరికడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పప్పు ఉమా మహేశ్వరావు, ఏఎంసీ చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి, టిడిపి నాయకులు ఉన్నారు.

ఉంగుటూరులో ప్రభుత్వ స్థలం ఆక్రమణ

చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్న అధికారులు

విశాలాంధ్ర - ఉంగుటూరు: మండల కేంద్రం, నియోజకవర్గ కేంద్రమైన ఉంగుటూరులో పంచాయతీ కార్యాలయం ఎదురుగా పాల కేంద్రం వద్ద డ్రైనేజీ పై పట్టపగలు బడ్డీ కొట్టు పెట్టి ఆక్రమించు కున్నారు. ఈ ఆక్రమణ చేస్తున్న సమయంలో ప్రజా ప్రతినిధులు దగ్గరుండి ఏర్పాటు చేయటం పట్ల ప్రజలు విమర్శిస్తున్నారు. ఓ గ్రామం నుండి ఒక వ్యక్తి బడ్డీ కొట్టును తీసుకువచ్చి ఈ ఆక్రమణ చేశారు. ఒకపక్క ఆక్రమణ తొలగించాలని జిల్లా అధికారుల నుండి ఆదేశాలు వస్తే ఇక్కడ అధికారులు ఉదాసీన వైఖరి అవలంబిస్తున్నారు. పాల కేంద్రం భవనం వద్ద ఈ ఆక్రమణ వెనుక కూటమి నాయకుల హస్తం ఉందని బహిర్గతమైంది. పాల కేంద్రం వద్ద గ్రామపంచాయతీ వారు షాపులు నిర్మించాలని నిర్ణయించాడు. ఓ రాజకీయ

నాయకుడు షాపులు పెడితే కోర్టుకు వెళ్తానని అధికారులకు బెదిరించినట్లు తెలిసింది. ఆ రాజకీయ నాయకుడు వలన అభివృద్ధి పనులు ఆదిలోనే నిలిచిపోయాయి. దాంతో అధికారులు, ప్రజాప్రతినిధులు కాంప్లెక్స్ నిర్మాణానికి వెనుకడుగు వేశారు. పక్క గ్రామం నుండి ఆక్రమణదారుడు ఇక్కడకు వచ్చి పాల కేంద్రం వద్ద బడ్డీ కొట్టు పెట్టి ఆక్రమించుకుంటే అధికారులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు మౌనంగా ఉండి పోయారు.

ఆక్రమణదారులకు నోటీసులు ఇస్తా: కార్యదర్శి

ఉంగుటూరులో పాల కేంద్రం వద్ద ఆక్రమణలు చేసిన వ్యక్తికి నోటీసులు జారీచేస్తానని ఉంగుటూరు గ్రామపంచాయతీ కార్యదర్శి బొడ్డు వెంకట రవిచంద్ర కుమార్ మంగళవారం తెలిపారు. ఆ వ్యక్తిని పిలిచి ఆక్రమణ స్థలంలో ఏర్పాటు చేసిన బడ్డీ కొట్టును తొలగించాలని చెప్పినట్లు కార్యదర్శి చెప్పారు.

మల్లం ఘటనకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి

విశాలాంధ్ర -భీమవరం: పిఠాపురం నియోజకవర్గం మల్లం గ్రామంలో దళిత కుటుంబాలను సాంఘిక బహిష్కరణ చేయటం ఉగ్రవాద చర్య అని, సాంఘిక బహిష్కరణకు పాల్పడిన వారిపై ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటి కేసు నమోదు చేసి

కఠినంగా శిక్షించాలని దళిత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గంటా సుందర కుమార్ డిమాండ్ చేశారు . మంగళవారం 11వ వార్డులో దళిత ఐక్య వేదిక భీమవరం శాఖ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గంటా మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు కావస్తున్నా సమాజంలో సాంఘిక బహిష్కరణలు జరగటం సిగ్గు చేటని అన్నారు. కార్యక్రమంలో పట్టెం శుభాకర్, పాలపర్తి సాగర్, సాదె మహేష్, కర్రా కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు డీఎంహెచ్‌వో తనిఖీ

విశాలాంధ్ర- భీమవరం టౌన్: జిల్లాలోని పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డాక్టర్ జి. గీతాబాయి ఆకస్మికంగా సందర్శించారు. ఆమె మంగళవారం జిల్లాలోని అత్తిలి, రేలంగి, పాలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను, తణుకులోని డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్ వెన్షన్

సెంటర్ను ఆకస్మికంగా సందర్శించి వారు అందిస్తున్న సేవల గురించి ఆరా తీశారు. ఆసుపత్రి సిబ్బంది రోగులకు అందిస్తున్న సేవలను పరిశీలించి ఇప్పటికే అందిస్తున్న సేవలు ప్రసూతి సేవలు, ఇతర సేవలు మరింత సమర్థవంతంగా చేయాలని ఎన్ టి ఆర్ వైద్య సేవ ద్వారా లబ్దిదారులకు ఆర్థిక భారం లేకుండా సేవ అందించాలని మాతా శిశు సంరక్షణ సేవలు అందించి, గర్భిణీలను త్వరగా గుర్తించి హై రిస్క్ గర్భిణీ స్త్రీ లను గుర్తించి వారికి ఎక్కువగా సేవలు అందించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా పీహెచ్సీ వైద్యా ధికారులతో అందిస్తున్న సేవలపై సమీక్ష చేసి పలు సూచనలు చేశారు.

బస్ స్టేషన్‌కు వాటర్ కూలర్ వితరణ

విశాలాంధ్ర-ముదినేపల్లి : వేసవిలో ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు వాటర్ కూలర్ ను వితరణ చేసినట్లు ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ తెలిపారు. ముదినేపల్లి బస్ స్టేషన్‌కు వచ్చే ప్రయాణికులకు కనీసం తాగు నీటి సదుపాయం కూడా లేని పరిస్థితుల్లో ఎంపీపీ స్పందించి వాటర్ కూలర్ ను అర్పిని

సీఐ మురళికి అందజేశారు. దీన్ని బస్ స్టేషన్ లో అమర్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాగునీటి సదుపాయాన్ని నీటిని వృధా చేయకుండా చక్కగా సద్వినియోగించు కోవాలని ప్రయాణికులను కోరారు. ఈ కార్యక్రమంలో సిఐ మురళి , కాంట్రాక్టర్ కృష్ణమూర్తి, కంట్రోలర్ కోటేశ్వరరావు, సాగర్, దివి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

తల్లీ బిడ్డ సంరక్షణే అంగన్‌వాడీల ధ్యేయం

విశాలాంధ్ర - గణపవరం: తల్లీ, బిడ్డ సంరక్షణే ధ్యేయంగా అంగన్వాడీ కేంద్రాలు పని చేస్తాయని ఐసిడిఎస్ గణపవరం మండలం పిప్పర సెక్టర్ సూపర్వైజర్ సిహెచ్ దుర్గా భవాని అన్నారు. మంగళ వారం గణపవరం మండలం కాశిపాడు గ్రామంలో పోషణ నిర్వహణపై కార్యక్రమం నిర్వహించారు. పౌష్టికాహార

ముగింపు కార్యక్రమం ఐసిడిఎస్ సిడీపీఓ లక్ష్మీ సరస్వతి సూచనల మేరకు సూపర్వైజర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పోషణ విలువలు కలిగిన ఆహారం తీసుకోవటం వలన కలిగే లాభాలను గర్భవతులకి, బాలింతలకి, చిన్నారుల తల్లులకి తెలియజేశారు. కార్యక్రమంలో రమ్యశ్రీ, వి. శివకుమారి, అంగన్వాడి కార్య కర్తలు, తల్లులు, గర్భవతులు కిషోర్ బాలికలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

VASTU HOUSING FINANCE

వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్
యూనిట్ 203 & 204, 2 వ అంతస్తు, "ఎ" వింగ్, నవభారత్ ఎస్టేట్, జకారియా బందర్ రోడ్, సేవ్రి (వెస్ట్), ముంబై 400015. మహారాష్ట్ర.
సిఐఎన్ నం. : యు65922ఎంహెచ్2005పిఎల్‌సి272501

స్వాధీనత ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్టు చట్టం -2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు-2002 నిబంధన 9తో చదివే సెక్షన్ 13(12) కింద అతనికి సంక్రమించిన అధికారాలను ఉపయోగించి వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ అధీకృత అధికారిగా ఈ దిగువ సంతకందారు ఈ కింద పేర్కొన్న రుణగ్రహీతలకు సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోగా సంబంధిత నోటీసులో పేర్కొన్న బకాయిలను తిరిగి చెల్లించవలసిందిగా ఈ కింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. రుణగ్రహీతలు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున పైన పేర్కొన్న చట్ట నిబంధనల్లో నిబంధనల 9తో చదివే సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ కింద వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు ఈ కింద వివరించిన షెడ్యూల్ ఆస్తిని స్వాధీనం చేసుకోవడమైనది. ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నెరపరాదని,ఈ ఆస్తితో ఏ ఒప్పందాలైనా ఈ కింద పేర్కొన్న మొత్తం బకాయి మరియు దానిపై వడ్డీ, వ్యయాలు మొదలైనవాటి కొరకు వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ బ్రాంచ్ చార్జికి లోబడి వుండునని ప్రత్యేకించి రుణగ్రహీత , హామీదారు మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

వ. నం.	రుణగ్రహీత, సహ-రుణగ్రహీత పేరు మరియు లోన్ ఎక్కౌంట్ నం.	డిమాండ్ నోటీసు తేదీ మొత్తం బకాయి	ఆస్తి యొక్క వివరాలు	స్వాధీనత రకం & తేదీ
1	శ్రీనివాసరావు బాణాల హైమావతి బాణాల LP0000000014884 & LP0000000053493	18-డిసెంబరు-2024 09- డిసెంబరు-24 నాటికి రూ.653106 & రూ.225751	ఆర్.ఎస్.నం. 64/4, డోర్ నెం 5-237, ఏలూరు రోడ్, వాటర్ ట్యాంక్ దగ్గర అప్పనవీడు గ్రామం మరియు పంచాయితీ, అప్పనవీడు, పెదపాడు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-521105 ప్లాట్/ నిర్మిత ప్రదేశం 33.33 చ.అడుగులు/మీ. హద్దులు: ఉత్తరం: బాణాల సుబ్రహ్మణ్యం యొక్క స్థలం, దక్షిణం: జిఎన్‌టి రోడ్డు , తూర్పు: బాణాల సుబ్రహ్మణ్యం స్థలం, పడమర: బాణాల సుబ్రహ్మణ్యం స్థలం.	లాంఛన స్వాధీనత స్వాధీనత తేదీ: 21-ఏప్రిల్-2025

తేది: 23.04.2025
ప్రదేశము: పశ్చిమ గోదావరి
అధీకృత అధికారి
వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

పేదలకు చదువు భారం కారాదు

విశాలాంధ్ర - కరప : ప్రభుత్వం పేద విద్యార్థులకు చదువు భారం కారాదని మోడల్ స్కూల్ ఏర్పాటు చేయడం జరుగిందని మండల విద్యాశాఖాధికారిని కేబి కృష్ణవేణి పేర్కొన్నారు. కరప నక్కావారిపేటలో మంగళవారం జరిగిన స్కూల్ ఏన్యుల్ డే కార్యక్రమంలో ఎంఇఓ కృష్ణవేణి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వస్కూల్లో చేర్పించాలన్నారు. ప్రైవేటుస్కూల్లో లక్షలు ఖర్చుపెట్టి చదివించడం వలన ఆర్థికభారం మౌతుందని తల్లిదండ్రులు గుర్తించాలన్నారు. ప్రభుత్వస్కూల్లో పిల్లలకు అన్ని మౌళిక వసతులు కల్పించి, పోషకాహారం అందిస్తున్నారని దీనిని సద్వినియోగం చేసుకోవాలని కృష్ణవేణి తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీణాధరి, మాట్లాడుతూ టీచర్ దేగల లక్ష్మీ పేరెంట్స్ కమిటీ, ప్రతీ ఇంటికీ వెళ్ళి ఇరవై రెండు మందిని విద్యార్థులను ఎన్రోల్మెంట్ చేయించామని తెలిపారు. పిల్లలతో కల్చరల్ ఏక్టీవ్టీస్ చేయించారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ నాగదేవి, మెంబర్లు లక్ష్మీ, కమిటీ సభ్యులు సాదే వీర రాఘవులు, టీచర్స్ రమణ, అర్జున్, రాజు బాబు, నూకరాజు, చినబాబు, రాంబాబు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తా

విశాలాంధ్ర- దేవరపల్లి: ఉపాధ్యాయులకు విద్యాశాఖకు సంబంధించిన అన్ని సమస్యలు పరిష్కరించడం లో మండల విద్యాశాఖ ముందు ఉందని దేవరపల్లి మండల విద్యాశాఖా ధికారి ఎంతిరుమలదాసు తెలిపారు. మంగళవారందేవరపల్లి లో నూతనంగా ఆవిర్భవించిన ఎస్.టి.యు మండల శాఖ పరిచయ కార్యక్రమం లో మండల శాఖా బాధ్యులను ఈ సందర్భం గా ఆయన అభినందించారు. . ఈ కార్యక్రమం లో జిల్లా ఎస్ టి యు అధ్యక్షులు డానియల్ బాబు, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు త్రినాథ్, కొవ్వూరు డివిజన్ ఎస్ టి యు కన్వీనర్ ఆంజనేయరాజు, కొవ్వూరు మండల అధ్యక్షులు చెల్లాజీ, మండల గౌరవ అధ్యక్షులు చల్లా కృష్ణ, అధ్యక్షులు కాటం బాబు,ప్రధాన కార్యదర్శి ఈశ్వర రావు, ఆర్థిక కార్యదర్శి ఎస్ కే భాష, మహిళా కార్యదర్శి ప్రేమ కుమారి ,జిల్లా కౌన్సిలర్ కిరణ్ కుమార్, సత్యనారాయణ పాల్గొన్నారు.

పోషకాహార లోపాన్ని నివారించేందుకు పోషణ్ పఖ్వాడ దోహదం

విశాలాంధ్ర - రాజానగరం : గర్భిణీ స్త్రీలు,బాలింతల్లో వచ్చే పోషకాహార లోపాన్ని నివారించేందుకు పోషణ్ పఖ్వాడ దోహదపడుతుందనీ జిల్లా మహిళా సాధికరిత అధికారిణి కె.విజయకుమారి అన్నారు. మండల కేంద్రమైన రాజానగరంలోని స్థానిక శ్రీ కాండ్రేగుల జోగి జగన్నాథం బహుదూర్ పంతులు వారి అన్నదాన సత్రంలో ఐసీడీఎస్ రాజానగరం ప్రాజెక్టు పరిధిలో పోషణ్ పఖ్వాడ ముగింపు వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు.వేడుకులకు ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ కౌమార దశ బాలికలు, గర్భిణీ స్త్రీలు, నర్సింగ్ తల్లులకు పోషకాహార ఫలితాలను మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపివో టి.నాగమణి, ఏసిడిపివో టి.కనకవల్లీ, సూపర్వైజర్లు, ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డొక్కా సీతమ్మ క్యాంటీన్‌లో అన్నదానం

విశాలాంధ్ర - జగ్గంపేట : స్థానిక పాత పోలీస్ స్టేషన్ వద్ద నిర్వహించిన డొక్కా సీతమ్మ క్యాంటీన్‌లో మంగళవారం అన్నదానం చేశారు. జనసేన పార్టీ నియోజకవర్గ ఇం చార్జి, తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ క్యాంటీన్‌లో రామచంద్రపురం గ్రామ సర్పంచ్ తుమ్మలపల్లి సాయి గుణ శేఖర్ హాజరై పేదలకు ఆహారాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు మేడిపోయిన శ్రీను, కురుమళ్ళ నాగేశ్వరరావు, సూరపరెడ్డి నరేష్, గంధం శ్రీనివాస్, సత్తి సోమరాజు, అంకం ఓం కృష్ణ, డ్రిల్ మాస్టర్, అడబాల వీరబాబు, ముత్యాల వెంకటరాజు, ఎర్ర సాయి, పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా మండలాభివృద్ధి

విశాలాంధ - గండేపల్లి : మండలాన్ని పార్టీలకతీతంగా అభివృద్ధి చేసే విధంగా కృషి చేయాలని ఎంపీపీ చల్లగళ్ల దొరబాబు, ఎంపీడీవో నాతి బుజ్జి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశం ఎంపీపీ చలగళ్ల దొరబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో మండల శాఖ ఆయా అధికారులు వారి సమస్యలను, చేయబోయే పనులను గురించి వివరించారు. మల్లేపల్లి ఎంపీటీసీ వీరబాబు తమ పొలం రిజిస్ట్రేషన్ చాలా కాలమైనప్పటికీ ఆన్లైన్ కావటం లేదని తహసిల్దార్‌కి ఫిర్యాదు చేశారు. త్వరలోనే సమస్య పరిష్కరిస్తానని ఆయన తెలిపారు. ప్రస్తుతం వేసవికాలం నేపథ్యంలో త్రాగునీరు సమస్య వెంటనే పరిష్కరించే దిశగా పనిచేయాలని ఆర్డబ్ల్యూఎస్ ఏఈకి సూచించారు. సర్వసభ్య సమావేశానికి కొన్ని శాఖ అధికారులు సమాచారం లేకుండా రాకపోవడంతో వారికి నోటీసులు ఇస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ చలగళ్ల దొరబాబు మాట్లాడుతూ ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న ఎంపీడీవో నాతి బుజ్జి ప్రమోషన్ పై ఉన్నత అధికారిగా వెళ్లబోతున్నారని ఆమె గత 24 సంవత్సరాలుగా ఎంపీడీవోగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొంది గత ఏడు నెలల క్రితం గండేపల్లి ఎంపీడీవోగా వచ్చారన్నారు. ఆమె వచ్చిన తరువాత మండల అభివృద్ధి చేసేందుకు ఆమె వేగవంతం చేసిన పనితీరును ఆయన అభినందించారు. ఈ సందర్భంగా వారిని మండల ప్రజా ప్రతినిధులు, మండల సిబ్బంది, ఆమెను సాలువ కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, ఈవోపిఆర్ చంద్రశేఖర్, ఏపీఎం సన్యాసిరావు, ఏపీఓ కృష్ణంరాజు, అంగన్వాడి సూపర్వైజర్ నాగ పార్వతి, ఆర్టీసీ ఎలక్షన్ డిపో డిఎం సత్యనారాయణ, తాళ్లూరు సర్పంచ్ శీలామంతుల వీరబాబు, వైద్యాధికారి, సీనియర్ అసిస్టెంట్ స్వర్ణలలిత, పంచాయతీ కార్యదర్శులు తరంగణి, శిరీష, పనింద్ర కుమార్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

జక్కంపూడి నగర్ పాఠశాలలో "ఫేర్ వెల్ డే" వేడుకలు

విశాలాంధ్ర - కడియం : విద్యార్థులు వేసవికాలం సెలవులను క్రీడలు, మంచి పుస్తకాలతో ఉల్లాసంగా ఉత్సాహంగా గడపాలని కడియం ఎంపీపీ వెలుగుబంటి వెంకట సత్య ప్రసాద్ అన్నారు. కడియం మండలం, జక్కంపూడి నగర్ ప్రాథమిక పాఠశాలలో విద్యాశాఖ అధికారి మణికుమార్, ప్రధానోపాధ్యాయుడు కోసి సుబ్రహ్మణ్యం, విద్యా కమిటీ చైర్మన్ చల్లా అంజిబాబు పర్యవేక్షణలో "ఫేర్ వెల్ డే" పార్టీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపిపి ప్రసాద్ మాట్లాడుతూ విద్యా విధానం గురించి మధ్యాహ్నం భోజన పథకం గురించి వివరించారు. విద్యార్థులకు అకడమిక్ కాప్స్, మెడల్స్ , షీల్డ్ బహూకరించారు. మహిళా కోఆర్డినేటర్ ఏరుకొండ రాజేశ్వరి విద్యార్థులకు సత్యసాయి సంస్థల ఎగ్జామ్ ప్యాడ్లను బహుకరించారు. ఈ కార్యక్రమంలో కళ్యాణపు సూరిబాబు, మద్రి శంకర్, బైవరపు మణికంఠ, చిలుకూరి రమేష్, అపరి పండు తదితరులు పాల్గొన్నారు.

పచ్చిరొట్ట పెంపకంపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర - పెరవలి : పెరవలి మండలం ముత్యాల వారి పాలెం పెరవలి గ్రామం పరిధిలో ఖరీఫ్ కార్యచరణ ప్రణాళికలో భాగంగా గ్రామంలో ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాన్ని రైతులకు అవగాహన కల్పించడానికి మరియు రైతుల చేత సేంద్రియ వ్యవసాయం సాగు చేయడానికి మంగళవారం గ్రామసభ నిర్వహించారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ సాకా రామకృష్ణ ప్రకృతి వ్యవసాయం ద్వారా 30 రకాల నవధాన్య విత్తనాలు రైతులకు అందజేసి వాటి యొక్క ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులు వెంకట కృష్ణారావు, వెంకటపతిలకు సన్మానం చేశారు. ఈగ్రామంలో ప్రధానంగా అరటి, కొబ్బరి నిమ్మ కూరగాయల మొక్కలను ప్రకృతి వ్యవసాయంలో సాగు చేయడం వల్ల మెరుగైన ఉత్పత్తిని ఉత్పత్తి చేయాలని అన్నారు.

అగ్ని బాధితులకు "టివిసి ట్రస్ట్" ఆర్థిక సాయం

విశాలాంధ్ర - కడియం : కష్టకాలంలో ఉన్న వారికి చేయూతనివ్వడమే మానవత్వమని, మానవత్వమే మా ట్రస్ట్ ముఖ్య ఉద్దేశమని "టివిసి చారిటబుల్ ట్రస్ట్" చైర్మన్ తాడాల విష్ణు చక్రవర్తి అన్నారు. కడియం మండలం, బుర్రిలంక గ్రామంలో ఇటీవల సంభవించిన అగ్ని ప్రమాదంలో, సర్వం కోల్పోయి నిరాశ్రులైన పంతాల కొండారత్నం, మండెల త్రివేణి కుటుంబాలను ఆయన పరామర్శించారు. టివిసి చారిటబుల్ ట్రస్ట్ తరఫున ఒక బస్తా బియ్యం పది వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా చక్రవర్తి మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటామంటూ ధైర్యాన్ని చెప్పారు. ఈ ప్రమాదంలో బాధితులు సర్వం కోల్పోయారని, ప్రభుత్వ

పరంగా అధికారులు వీరికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోడపాటి సత్తిబాబు, తిరుమలశెట్టి శ్రీను, గెద్దం శివ, కొత్తపల్లి శివాజీ, దాసరి శ్రీను, గాధ రామకృష్ణ, తానింకి యేసు, తూపాటి వరాలు, ఆకుల బాబ్జి, తాడాల సతీష్, తాడాల రామకృష్ణ, తాడాల అనిల్, తాడాల కృష్ణ, నరమామిడి బాల రాజు, దండుబోయిన దుర్గారావు పాల్గొన్నారు.

అండ్రంగి వంతెనను త్వరితగతిన నిర్మించాలి

విశాలాంధ్ర - కాజులూరు : కాజులూరు మండలంలోని అంద్రంగి మురుగు కాలువపై వంతెనను త్వరితగతిన నిర్మించాలని, జిల్లా కౌలు రైతుల సంఘం కార్యదర్శి వళ్లు రాజబాబు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వళ్లు రాజబాబు మాట్లాడుతూ, కాజులూరు మండలం దుగ్గుదూరులో అంద్రంగి డ్రెయిన్ పై గల వంతెన సుమారు ఏడు సంవత్సరాల క్రితం శిథిలావస్థం కావడంతో, తాత్కాలికంగా కల్వర్టు నిర్మించారని, ఈ తాత్కాలిక కల్వర్టు మీదుగా సుమారు 5 ఎకరాలు నీరు దిగాల్సి ఉండగా, వర్షాలతో నీరు పారాక వేల ఎకరాలు నష్టాలు బారిన పడుతున్నాయని ఆయన తెలిపారు. అదేవిధంగా మండలంలోని గ్రామాలను కలిపే రోడ్లను వెంటనే ఆధునీకరించాలని ఆయన డిమాండ్ చేశారు దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించి వంతెన నిర్మాణానికి తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ కాలు రైతుల మండల కార్యదర్శి బూడితి ప్రభాకర్, పలువురు కౌలు రైతులు పాల్గొన్నారు.

వీరవరం పాఠశాలకు సౌండ్ సిస్టం బహుకరణ

విశాలాంధ్ర - కడియం : పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న జనసేన నాయకులు ఆదిమూలం సాయి బాబా సేవలు ఆదర్శనీయమని కడియం మండలం, వీరవరం ఎంపీపీఎంపీఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుని సిహెచ్ వి సుజాత అన్నారు. మంగళవారం ఉదయం ఆదిమూలం సాయిబాబా, ఆయన తండ్రిగారైన ఆదిమూలం శ్రీరాములు పేరుమీద పదహారు వేల రూపాయలు విలువచేసే సౌండ్ సిస్టం ను పాఠశాలకు బహూకరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయిని సుజాత మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులతో సభలు సమావేశాలు నిర్వహించడానికి ఈ సౌండ్ సిస్టం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. పాఠశాల అవసరం తెలుసుకుని సౌండ్ సిస్టం బహుకరించిన సాయిబాబాకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా పాఠశాలలో వసతులు సమకూర్చడానికి తన వంతు సహకారం అందిస్తానని ఆదిమూలం సాయిబాబా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మణికుమార్, ఉపాధ్యాయిని అనిత, అధిక సంఖ్యలో జనసైనికులు పాల్గొన్నారు.

క్షయ రోగులకు ప్రత్యేక పరీక్షలు

విశాలాంధ్ర - సీతానగరం: క్షయ రోగులకు ప్రత్యేక పరీక్షలు నిర్వహించిన జిల్లా అడిషనల్ డిఎమ్ఎచ్ఓ జిల్లా క్షయ, కుష్టు వ్యాధి నియంత్రణ అధికారి ఎన్ వసుంధర. మండలంలో ములకల్లంక గ్రామంలో మంగళవారం మండల వైద్య అధికారి డాక్టర్ చైతన్య ఆధ్వర్యంలో డాక్టర్ వసుంధర క్షయవ్యాధి గ్రస్తులను కలిసి వారికి అందుకున్న సేవలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శించి రోగులకు అందుతున్న సేవలు, రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు.

ప్రకృతి వ్యవసాయంలో అధిక దిగుబడులు

విశాలాంధ్ర - శంఖవరం : కాకినాడ జిల్లా శంఖవరం మండలం పెద్ద మల్లపురం గ్రామంలో గ్రామ సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాంలో పియండిఎస్ వరలక్ష్మి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో అధిక దిగుబడులు సాధంచ వచ్చు అని పియండిఎస్ భూమిలో పోషకాలు పెరుగుతాయి అని భూమి సారవతంగా ఉంటుంది అని అన్నారు. ఋతు పవనాలుకి ముందు తొలకరి జల్లులుకి వేసుకునే పంటలను ప్రిమాన్ డ్రై సోయింగ్ అని అంటారు. అని ప్రతి రైతు పియండిఎస్ వేసుకోవాలని అలాగె 365.రోజులు భూమిని పంటలతో కప్పి ఉంచాలని మాస్టర్ ట్రైనర్ వరలక్ష్మి వివరించారు. ఈ గ్రామంలో ప్రకృతి వ్యవసాయం పండించే ముగ్గురు రైతులను గుర్తించివారికి సన్మానం చేసారు. ఈ కార్యక్రమములో గ్రామ సర్పంచ్ గుండి సంచి బాబు, మాజీ సర్పంచ్ పడగొడుగుల నాగేశ్వరరావు, ఎంపీటీసీ గుర్తుర్తి నాగేశ్వరావు, కించల అప్పలకొండ, వివిఎలు తాతాజీ, మణికంఠ శ్రీను, తరణ్, యూనిట్ ఇంచార్జీ మల్లీశ్వరి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

జగన్ మోహన్ రెడ్డిని కలిసిన చిర్ల జగ్గిరెడ్డి

విశాలాంధ్ర - రావులపాలెం : ఇటీవల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులుగా నియమితులైన చిర్ల జగ్గిరెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి తాడేపల్లి ఆయన స్వగృహం వద్ద మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి వారి ప్రతిమ అందజేసి ధన్యవాదాలు తెలియజేశారు.

ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ప్రారంభం

విశాలాంధ్ర - ఆలమూరు : మహిళలు స్వయం ఉపాధి పొం దుతూ ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు కూటమి ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ ద్వారా ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. రెండో రోజైన మంగళవారం మండల కేంద్రమైన ఆలమూరులో స్త్రీ శక్తి భవనం నందు నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమానికి మండలంలోని పలు గ్రామాల నుండి సుమారుగా 130 మహిళలు హాజరవుతున్నారు. 90 రోజులు పాటు శిక్షణ ఇచ్చి, సర్టిఫికెట్‌తో పాటుగా, ప్రోత్సాహంగా ఉచిత కుట్టు మిషన్లు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. దీంతో మహిళలు పెద్ద ఎత్తున వినియోగించుకుంటున్నారు. ఆర్థికంగా బలోపేతం కావడానికి శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని అభ్యర్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమం లో ఆపరేటర్లు పెయ్యల కనకదుర్గ, చల్లా సత్యసాయి కుమారి, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సౌత్ సిక్కిం సందర్శించిన గైట్ ఫార్మసీ విద్యార్థులు

విశాలాంధ్ర - రాజానగరం : ఉపాధి అవకాశాలను సృష్టించడంలో పర్యాటకరంగ పాత్ర ఎంతో కీలకమని, ఈ నేపథ్యంలో సౌత్ సిక్కింలో పర్యాటక అభివృద్ధి పై జరిగిన అంతర్జాతీయ సమావేశంలో తమ విద్యార్థులు పాల్గొన్నరని గైట్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎండి ధనరాజు అన్నారు. మండలంలోని గైట్ ఫార్మసీ కళాశాలలో మంగళవారం జరిగిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 12 నుంచి 14వ తేదీ వరకు సిక్కిం రాష్ట్రంలో యంగాంగ్ సౌత్ సిక్కింలో జరిగిన అంతర్జాతీయ సమావేశాలకు నేపాల్,భూటాన్ , భారత దేశం నుండి సుమారు 150 మంది పాల్గొనగా తమ కళాశాల నుండే నలుగురు ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల హాజరయ్యారన్నారు. భాగంగా కె.లక్ష్మీ లాలిత్యా ,కె. షకీనా, ఎండి సయిరాభాను ,బిందు మాధవి లకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పివో షేక్ మీరా,అధ్యాపకులు అభినందించారు.

ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ బడులు

- ఎమ్మెల్యే సత్యానందరావు

విశాలాంధ్ర - రావులపాలెం : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకా ప్రయివేటు స్కూళ్లుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉండాలని ప్రభుత్వం కృషి చేసి నేడు ఆ విధంగా ముందుకు సాగుతోందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం మండలం రావులపాడు గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన గ్రాడ్యుయేషన్ డే మరియు ఎన్రోల్మెంట్ డ్రైవ్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ప్రతి ఒక్కరినీ అభినందించారు. విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అలాగే విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ప్రత్యేక ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉపకరణాలు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించేందుకు అందరూ కృషి చేయాలని ఎమ్మెల్యే సత్యానందరావు అన్నారు.

ఎకో క్లబ్ ఆధ్వర్యంలో ధాత్రి దినోత్సవం

విశాలాంధ్ర - సామర్లకోట : ఆదిత్య విశ్వవిద్యాలయం, సూరంపాలెం, కాకినాడ వారి ఆధ్వర్యంలో సామర్లకోట బచ్చు ఫౌండేషన్ హైస్కూల్‌లో ప్రపంచ ధాత్రి దినోత్సవం సందర్భంగా ఆదిత్య విశ్వవిద్యాలయానికి సంబంధించిన ఎకో క్లబ్ రసాయన శాస్త్రం ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఆదిత్య విశ్వవిద్యాలయ విద్యార్థులకు ఈ వేస్ట్ మేనేజ్మెంట్ అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదిత్య విశ్వవిద్యాలయం రసాయన శాస్త్ర ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రస్తుతం విపరీత ప్రపంచీకరణ కారణంగా మనం మన భూమిని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని, అందులో ఎలక్ట్రానిక్ వస్తువుల నుండి వెలువడే టువంటి వ్యర్థ పదార్థాలను సక్రమంగా వినియోగించు కోవడం చాలా ముఖ్యమైనదని, దాని అవశ్య కత విద్యార్థులకు పాఠశాల స్థాయి నుంచి తెలియజేయాల్సిన అవశ్యకత ఉన్నదని ఆ క్రమంలోనే ఈ అవగాహన సదస్సు ఆదిత్య విశ్వవిద్యాలయం తరఫున ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత తోటకూర సాయి రామకృష్ణ మాట్లాడుతూ మానవ మనుగడకు ప్రతి ఒక్కరు పర్యావరణ స్పృహ కలిగి పుడమి తల్లిని కాపాడుకోవాలి, ప్లాస్టిక్ వినియోగాన్ని విడనాడి ప్రత్యామ్నాయ పద్ధతులు అనుసరించాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రసాయన శాస్త్ర విభాగం అధ్యాపకులు డా ఏ లక్ష్మీ లావణ్య, కే మృదుల దేవి, పి అన్నపూర్ణ, డా జి ప్రకాష్, సిహెచ్ హేమలత, పాఠశాల అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపునకు చర్యలు

విశాలాంధ్ర - ఆలమూరు : ఆర్ అండ్ బి రహదారిగా ఉన్న మండలంలోని చొప్పెల్ల ప్రధాన రహదారి ఆక్రమణలు తొలగింపునకు చర్యలు చేపట్టినట్లు ఇన్చార్జ్ డివిల్పిఓ, ఎంపీడీవో ఏ రాజు అన్నారు. మంగళవారం స్థానిక పంచాయతీ కార్యదర్శి మల్లిడి విజయరెడ్డితో కలిసి జెసిబి సాయంతో జరుగుతున్న ఆక్రమణల తొలగింపులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలందరి సౌలభ్యం కోసం ఏర్పాటు చేసిన ప్రధాన రహదారులను ఆక్రమించడం నేరమన్నారు. రోడ్డు పక్కన నివాసాలు ఉండే వారు ఈ విషయాలను దృష్టిలో ఉంచుకొని తగు జాగ్రత్తలు తీసుకొని ఇల్లు నిర్మాణాలు చేసుకోవాలన్నారు. నిబంధనలు ఎవ్వరూ అతిక్రమించవద్దని, అలా పాల్పడే వారిపై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. గ్రామ ప్రధాన వీధులు విశాలంగా ఉంటే ట్రాఫిక్ అంతరాయాలు వంటి పలు ఇబ్బందులు ఉండవని గ్రామస్తులకు ఎంపీడీవో రాజు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది శ్రీనివాస్, సత్తిబాబు, పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన

విశాలాంధ్ర - పి గన్నవరం : ఉపాధి హామీ నిధులతో గ్రామాలలో జరుగుతున్న పనుల నిర్మాణాలు నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఉపాధి హామీ పథకం సహాయ సంచాలకులు జి మల్లికార్జునరావు అన్నారు. లంకల గన్నవరం పంచాయతీ కార్యాలయంలో మంగళవారం గ్రామ పెద్దలకు, ఉపాధి హామీ మెట్లకు ఉపాధి హామీ పనులపై అవగాహన కల్పించారు. అనంతరం గ్రామాలలో జరుగుతున్న ఉపాధి హామీ పనులు పరిశీలించి, కూలీల త్రాగునీరు, వసతులను అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ సిహెచ్ లక్ష్మీ నారాయణ, సిబ్బంది ఉన్నారు.

ఘనంగా పాథమిక పాఠశాల వార్షికోత్సవం

విశాలాంధ్ర - పిఠాపురం : పిఠాపురం మండలం నవఖండ్రవాడ గ్రామంలో మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పాఠశాల వార్షికోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఆమె కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో చక్కని విద్యా బోధన అందించడానికి తామంతా సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కార్పొరేట్ స్కూల్‌లకు దీటుగా ప్రస్తుత ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీషు మీడియంతో పాటు అన్ని సౌకర్యాలు ప్రభుత్వ స్కూల్లో కల్పిస్తున్నారని తెలిపారు. పాఠశాల వార్షికోత్సవంలో పిల్లలు ఆటపాటలతో ఎంతో ఆనందంగా అలరించారు. అనంతరం పిల్లలకు పాఠశాలలో విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమములో స్కూల్ ఛైర్మన్ వరలక్ష్మి, సర్పంచ్ రజనీవాణి సురేష్, ముదర సోమరాజు, మాకా శ్రీను, బాలకృష్ణ, వాసంశెట్టి కామేశ్వరరావు, పిల్లల తల్లిదండ్రులు అంగన్ వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభావంతులకు ఉపకరణాల పంపిణీ

విశాలాంధ్ర - ఏలేశ్వరం : స్థానిక భవిత కేంద్రంలో విభిన్న ప్రతిభావంతులు గల చిన్నారులకు ఉపకరణాలను స్థానిక ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు లక్షా యాభై వేల రూపాయలతో 5 చక్రాల కుర్చీలు, 7 వినికిడి యంత్రాలను మొత్తం 12 పరికరాలను విభిన్న ప్రతిభావంతులు గల పిల్లలకు వారి అవసరతలను గుర్తించి వారికి అనుగుణమైన పరికరాలు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ఎంపీడీవో కేవీ సూర్యనారాయణ, ఎంఈఓలు, భవిత స్కూల్ ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

హెచ్ఎంను బదిలీ చేయాలి

ఆమరణ నిరాహార దీక్ష

విశాలాంధ్ర - పి గన్నవరం : ముంగండ హైస్కూల్ హెచ్ఎం కనకదుర్గను వెంటనే బదిలీ చేయాలంటూ కో ఆప్షన్ సభ్యులు, హైస్కూల్ దోనర్ పినిశెట్టి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం హైస్కూల్ ప్రాంగణంలో సర్పంచ్‌లు, విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు, ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. హెచ్ఎం నిరంకుశత్వ సమాధానం మితిమీరిందని ఆరోపించారు. గతంలో హెచ్ఎం వేధింపులకు టీచర్ ఆత్మహత్య చేసుకున్న సంఘటన జరిగినా సంబంధిత అధికారులు చర్య లు తీసుకున్న దాఖలాలు లేవు. ముంగండ స్థానిక నాయకులు కుసుమ వెంకటేశ్వరరావు, పోతవరం సర్పంచ్ వడలి కొండయ్య, ఎస్ఎంసి సభ్యులు, స్థానికులు దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. దీక్షా శిబిరం వద్దకు డివైఈఓ పి రామ లక్ష్మణమూర్తి, మండల విద్యాశాఖ అధికారిణి కోనహెలీనా, ఎస్ఐ శివకృష్ణదీక్ష చేపట్టిన వారి తో చర్చలు జరిపారు. దీక్షకు సంఘీభావం తెలిపిన వారిలో చెరుకూరి గోపి, ముక్కామల సూరిబాబు, తెలగారెడ్డి విజయకృష్ణ, చప్పిడి నాగబాబు, గోసంగి ప్రసాద్, షేక్ బహదూర్, పెచ్చెట్టి రెడ్డి, విత్తనాల కళ్యాణ్, మట్టపర్తి యల్లేశ్వరావు, ఎర్రశ్రీను, పెచ్చెట్టి సాయి, తదితరులు ఉన్నారు. వేసవి సెలవులు అనంతరం నూతన హెచ్ఎంకు బాధ్య తలు పి గన్నవరం ఎమ్మెల్యే సత్యనారాయణ దీక్ష చేపట్టిన వారితో ఫోన్లో మాట్లాడుతూ వేసవి శెల వులు అనంతరం స్కూల్ రీ ఓపెనింగ్ వచ్చే సరికి ఆమెను బదిలీ చేయించి నూతన హెచ్ఎంకు బాధ్యతలు అప్పగిస్తానని హామీ ఇవ్వడంతో దీక్ష విరమించారు.

ఉష్ణోగ్రతలకు ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలి

విశాలాంధ్ర - కాకినాడ : ఎండ తీవ్రత ఎక్కువగా ఉండి ఉష్ణోగ్రతలు బాగా పెరుగుతున్నాయని ప్రజలంతా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ పాస్ట్ డైరెక్టర్ రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక తూరంగి స్వామి అయ్యప్ప స్వామి గుడి ఎదురుగా పద్మారామ్ క్లబ్ అధ్యక్షులు తెలగాని వీరభద్రరావు ఆధ్వర్యంలో బాటసారులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ చప్పిడి తెలిపారు. సౌత్ ఇండియా మల్టిపుల్ కౌన్సిల్ కోశాధికారి వనం శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతిరోజు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో కిరణ్‌కుమార్, సత్యనారాయణ, సత్యనారాయణ, తేజ పాల్గొన్నారు.

పిఠాపురం వాసికి సివిల్స్‌లో 94వ ర్యాంకు

విశాలాంధ్ర - పిఠాపురం : ఆల్‌ఇండియా సివిల్ సర్వీస్ రిజల్ట్స్ ప్రభుత్వం మంగళవారం వెలువరించింది. ఇందులో పిఠాపురం పట్టణానికి చెందిన చక్కా స్నేహిత్ 94వ ర్యాంకు సాధించాడు. చక్కా స్నేహిత్ ఆల్‌ఇండియా సివిల్ సర్వీస్‌లో 94వ ర్యాంకు సాధించడంపట్ల తండ్రి చక్కా వెంకట్ (చిన్నా), తల్లి మాటూరి కోముదిని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. 5వ తరగతి వరకు పట్టణంలో ఉన్న ఆదర్శ్ హైస్కూల్‌లో చదివి, గుంటూరు భాష్యంలో 10వ తరగతి, ఇంటర్ పూర్తి చేశాడు. అనంతరం ఎంసెట్‌లో 31వ ర్యాంకు సాధించాడు. సివిల్స్‌లో ఆల్ ఇండియాలో 94వ ర్యాంకు సాధించడం పట్ల కుటుంబసభ్యులు, మిత్రులు, స్నేహితులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చక్కా స్నేహిత్ మాట్లాడుతూ పబ్లిక్ సర్వీస్ చేయాలనే దృఢసంకల్పంతో కష్టపడి ర్యాంకు సాధించానని తెలిపారు. ఇందుకు తనకు పూర్తి సహకారం అందించిన తల్లిదండ్రులు చక్కా వెంకట్ (చిన్నా), తల్లి గుంటూరు జిల్లా జడ్జి మాటూరి కోముదినిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను పరిశీలించిన నవీన్

విశాలాంధ్ర - జగ్గంపేట : స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను టిడిపి కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రోగులతో మాట్లాడి, వారికి అందుతున్న వైద్యం, ఆహారం, పారిశుధ్యం తదితర విషయాలను ఆరా తీశారు. అనంతరం ఆస్పత్రిలోని వార్డులు ఆపరేషన్ థియేటర్, ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. ఆయన వెంట జీను మణిబాబు, దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు, అడబాల వెంకటేశ్వరరావు, వేములకొండ జోగారావు, కోడూరి రమేష్, ముక్కు పాలు బాబు, కొత్త ప్రసాద్ ఉన్నారు.

ఎంపీ పురందేశ్వరి పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర - రాజానగరం : అంకితభావంతో ప్రజలకు సేవలందిస్తున్నే మరో వైపు పార్టీ ఉన్నతికి తోడ్పాటు అందిస్తున్న గొప్ప నాయకురాలు ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అని కడియం రైల్వే అడ్వైజరీ బోర్డు సభ్యులు బొమ్ముల సతీష్ అన్నారు. బీజేపీ ఏపీ రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి పార్లమెంటు సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి జన్మదిన వేడుక లను మండలంలోని హౌసింగ్ బోర్డు సందు స్థానిక ఎన్డీఏ కూటమి నాయకుల నేతృత్వంలో ఎంపీ పురం దేశ్వరి జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు , ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

మనస్తాపంతో పురుగుమందు తాగి వ్యక్తి మృతి

విశాలాంధ్ర - పెరవలి : పెళ్లి సంబంధం విషయంలో మనస్థాపానికి గురయ్యి ఒక వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలో ముక్కామల గ్రామం లో సోమవారం చోటుచేసుకుంది. వివరాల ప్రకారం పెరవలి మండలం ముక్కమల గ్రామానికి చెం దిన కమాడి ధర్మారావు 40 సంవత్సరాలు ఇతను సుమారు నెల రోజుల నుండి తన అమ్మాయికి పెళ్లి చేస్తాను అని చెప్పి, తనకు తెలిసిన అబ్బాయితో సంబంధం చూసి నట్లు ఆ పెళ్లి అతని భార్యకు కుమార్తెకు నచ్చకపోవడంతో ఈవిషయంపై భార్య భర్తలు గొడవ పడుతున్నట్లు, దీనిపై మన స్థాపం చెంది ఆదివారం ఉదయం ధర్మారావు పురుగుల మందు తాగి వాంతులు చేసుకొను చుండగా కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్‌లో తణుకు గవర్నమెంట్ హాస్పిటల్ తీసుకువెళ్లారు. ప్రథమ చికిత్స చేసిన అనంతరం మెరుగైన వైద్యం నిమిత్తం విజయవాడ తరలించగా చికిత్స పొందుతూ సోమ వారం మృతిచెందాడని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటేశ్వరరావు తెలిపారు.

లెనిన్ ఆశయ సాధనకు కృషి

విశాలాంధ్ర - రాజానగరం : విప్లవ ఉద్యమాన్ని విజయపథంలో నడిపించి, యావత్ ప్రపంచ గమనాన్నే మార్చేసిన లెనిన్ వంటి మహనీయులు ఆశయ సాధనకు ప్రతిఒక్కరు కృషి చెయ్యాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా సహాయ కార్యదర్శి చీకట్ల వెంకటేశ్వరావు అన్నారు. మార్కిస్టు మహోపాధ్యాయులు లెనిన్ 155 జయంతి మరియు సీపీఐఎంఎల్ పార్టీ 56 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండలంలోని తుంగపాడు గ్రామంలో సిపిఐఎం.ఎల్ న్యూడె మోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా స్థానిక విలేకరు లకు పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ని తరాలు మారి నా, మరెన్ని వక్ర భాష్యాలు,సిద్ధాంతాలు ఉద్భ వించినా ప్రపంచ గమనాన్ని మార్చిన మహనీ యుడు లెనిన్ అని పలు ఉదాహరణలు ఇచ్చారు. మానవజాతి మనుగడ కొనసాగినంత వరకూ, దోపిడీ, పీడనలు తొలగి పోయి, ఎటువంటి వివక్షతా తావులేని సమసమాజం ఆవిష్కృతం అయ్యేవరకు లెనిన్ అనే మూడక్షరాలు యావత్ సమాజాన్ని ప్రభావితం చేస్తూనే ఉంటా యన్నారు. నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పథకాల పేరుతో ప్రజల్ని మభ్యపెడుతున్నాయని విమర్శించారు. మార్క్సిజం, లేనినిజం మావోలోచన వెలుగులో పని చెయ్యాలని ఆధునిక సరికొత్త రివిజనిజానికి వ్యతిరే కంగా పోరాడాలని , పార్టీ శ్రేణులకు, ముఖ్య నాయకత్వానికి, కేడర్ కు, ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజలకు మిఠాయిలు పంచారు.లెనిన్ చిత్రపటానికి పూల మాల వేసి పి.టాన్య నివాళులు అర్పించారు. తదనంతరం సుతి, కొడవలి ఎర్ర జండా చీకట్ల వెంకటేశ్వరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.కిరణ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు కె.భాను ప్రసాద్, పట్టణ కార్యదర్శి దినేష్, ఐఫ్‌టియు నాయకులు సూరిబాబు, రాజారెడ్డి,అరుణోదయ రాష్ట్ర కార్యదర్శి భీమశంకర్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో

కలెక్టరేట్‌లో ఎన్నికల అధికారులతో సమావేశం

విశాలాంధ్ర - కాకినాడ : జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా రెవెన్యూ అధికారి జె వెంకటరావు ఎన్నికల అధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు. జిల్లా ఏడు అసెంబ్లీ నియోజక వర్గాల్లోని పోలింగ్ కేంద్రాలు, పోలింగ్ కేంద్రాల వారిగా ఎలక్ట్రోరోల్ సంఖ్య, నియోజకవర్గ స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సూచనలు, సలహాలుబీబూత్ స్థాయి అధికారులు, ఏజెంట్లు నియామకం, శిక్షణ కార్యక్రమాలు, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, ఆధార్ నెంబర్‌కు ఎలక్ట్రోరల్ అనుసంధానం చేయడం వంటి అంశాలను వెంకటరావు జిల్లా రాజకీయ పార్టీలు ప్రతినిధులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు నమోదు, ఓటు హక్కు వినియోగంపై నిరంతరం అవగాహన కల్పించడం ద్వారా ఆరోగ్యకరమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు అవకాశం ఉంటుందన్నారు. ఎన్నికల సమయంలోనే కాకుండా ముందుగానే ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణ, మార్పులు, చేర్పులు,, తొలగింపు, ఓటర్ల సంఖ్య అనుగుణంగా నూతన పోలింగ్ కేంద్రాల ప్రతిపాదనలు వంటి అంశాలపై చర్యలకు భారత ఎన్నికల సంఘం ప్రతిపాదనలు కోరిందని ఈ నేపథ్యంలో రాజకీయ పార్టీలు ప్రతినిధులు తప్పులు లేని ఓటరు జాబితా తయారీ, పోలింగ్ కేంద్రాలు తరలింపు, నూతన పోలింగ్ కేంద్రాల ప్రతిపాదన, పోలింగ్ శాతం పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలు, 18-19 వయసుగల యువత ఓటు నమోదు వంటి అంశాలపై తమ సూచనలు, సలహాలు అందించాలని డిఆర్వో కోరారు. 18-19 సంవత్సరాల యువత ఓటు నమోదు శాతాన్ని పెంచేందుకు డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ సమయంలోనే విద్యార్థులతో ఓటు నమోదు ప్రక్రియ నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈ సందర్భంగా సూచించారు. సమావేశంలో కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారి ఎం.జగన్నాథం, రాజకీయ పార్టీల ప్రతినిధులు జి సాయిబాబా (తెదేపా), ఎస్ అప్పారావు (బీఎస్పీ), బి జయప్రకాష్ (కాంగ్రెస్), కె కృష్ణమోహన్(ఆప్), ఆర్ వెంకటేశ్వరరావు (వైఎస్సార్సీపీ), సీహెచ్.రమేష్ బాబు(భాజపా), ఎం రాజశేఖర్(సీపీఎం), ఎ సత్యనారాయణ (జనసేన) ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరాల ఏర్పాటు అభినందనీయం

విశాలాంధ్ర - ఆలమూరు : గ్రామీణ ప్రాంతాలలో ఎల్‌వి ప్రసాద్ కంటి వైద్యశాల కపిలేశ్వరపురం వారిచే ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని సర్పంచ్ తోట భవాని వెంకటేశ్వర్లు అన్నారు. ఎల్‌వి ప్రసాద్ కంటి వైద్యశాల కపిలేశ్వరపురం వారి ఆధ్వర్యంలో మండలంలోని సంధిపూడి గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ తోట భవాని వెంకటేశ్వర్లు ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించేందుకు వైద్య శిబిరాలు దోహదపడతాయని సర్పంచ్ తెలిపారు. ఈ శిబిరంలో వైద్య బృందం సుమారుగా 103 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. వీరిలో 20 మందికి మెరుగైన చికిత్సలు అవసరంగా గుర్తించి, 10 మందిని చికిత్స నిమిత్తం కంటి వైద్యశాలకు తరలించారు. మిగిలిన వారికి మరో తేదీన తమ ఆసుపత్రిలో ఉచిత చికిత్సలు నిర్వహిస్తామని డాక్టర్లు చెప్పారు. అనంతరం ఉచితంగా కళ్ళజోళ్ళు, కంటి అరుకులను అందజేశారు.

పేదలపై విధ్వంస కాండ దారుణం

- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు

విశాలాంధ్ర - పాలకోడేరు : పశ్చిమ గోదావరి జిల్లా ఉండి నియోజకవర్గంలో పాల కోడేరు అల్లూరి సీతారామరాజు నగర్ లో నివసి స్తున్న పేదల ఇల్లు తొలగించడాన్ని ఖండిస్తూ మంగ ళవారం ఆ ప్రాంతాన్ని పర్యటించి బాధితులను పరామర్శించారు. పడగొట్టిన ప్రతి ఇంటిని, బాధి తులయిన నిర్వాసితుల ఆవేదనను అడిగి తెలుసు కున్నారు. పడగొట్టిన పేదల ఇల్లు పక్కనే ఆనుకొని ఉన్న భూస్వాములు ఆక్రమించుకున్న ప్రభుత్వ భూమిని, ప్రభుత్వ సర్వే రాళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు, ఒంటరి మహిళలు, వృద్ధులు, బాలింతలపై కూటమి ప్రభుత్వం విధ్వంసం, అరాచకాన్ని సృష్టించింది. చంద్రబాబు పుట్టిన రోజున జరిగిన ఈ ఘటనను ముఖ్యమంత్రి బహు మతిగా స్వీకరిస్తారా, తిరస్కరిస్తారా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే రఘురామ కృష్ణం రాజు చేసిన పాపంలో కలెక్టర్ నుంచి ఎమ్మార్వో వరకు అధికారు లందరూ భాగస్తులే అన్నారు. ప్రభుత్వ భూముల్లో పేదలు ఇల్లు వేసుకుంటే తొలగించే అధికారం ఎవరికీ లేదన్నారు. ఇక్కడ ఉన్న కొబ్బరి చెట్లు కూడా భూస్వాములే అనుభవిస్తున్నారు, బ్యాంకులకు డబ్బులు ఎగ్గొట్టిన రఘురామ కృష్ణం రాజు ఇప్పుడు నీతులు చెబుతున్నాడా అని అన్నారు. 2019 నుంచి వరసగా ఎన్ని కేసులున్నాయో రాజు ఉండి నియోజకవర్గంలో ఇంత విధ్వంసం జరుగు తుంటే ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్‌కి కనబడటం లేదా అని అన్నారు. పేదల ఇళ్ళను కూల్చాలని చూస్తే ఇక చూస్తూ ఉండమని ఐక్యంగా పోరాడదాం అని మీకు ఎర్రజెండా అండగా నిలుస్తుందన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి గోపాలన్ మాట్లా డుతూ ఉండి నియోజకవర్గంలో ఈ ఆరు నెలల కాలంలో రాక్షస రారాజు పాలన సాగిందని వంద లాది పేదల ఇళ్ళను తొలగించారని మండిపడ్డారు. ఇకపై ఎమ్మెల్యే ఆటలు సాగనివ్వం అని పేదలకు అండగా ఎర్రజెండా పోరాడుతుందన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సీతారం మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి.ఫోర్ ఉండి నియోజకవర్గంలో రివర్స్లో అమలవుతుందన్నారు. సంపన్నుల సహకారంతో పేదలను అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి చెబుతుంటుంటే, ఇక్కడ మాత్రం పేదలను కొట్టి సంపన్నులకు ఆస్తులను కట్టబెడు తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో సిపిఎం రాష్ట్ర సీనియర్ నేత మంతెన సీతారాం, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.వాసుదేవరావు, కమిటీ సభ్యులు జక్కంశెట్టి సత్యనారాయణ, దూసి కళ్యాణి, మామిడి శెట్టి రామాంజనేయులు, కె.క్రాంతి బాబు, ధనికొండ శ్రీనివాస్, కె.తవిటి నాయుడు, జిల్లా సీనియర్ నాయకులు జుత్తిగ నరసింహ మూర్తి, మండల కార్యదర్శి శేషపు అశ్రియ్య, పాల్గొన్నారు.

మెగా డీఎస్సీని స్వాగతించిన ఏఐవైఎఫ్

విశాలాంధ్ర - అమలాపురం : రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మెగా డీఎస్సీ షెడ్యూల్‌ను స్వాగతిస్తూ నాము. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎఐవైఎఫ్ డి యస్సి 2005 షెడ్యూల్ విడుదల కోసం ఎదురు చూపులు నిరసన ఉద్యమాలు నడుమ ఎట్ట కేలకు ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చినది అని అఖిలభారత యువజన సమాఖ్య (నిరుద్యోగ యువత) సంతోషం వ్యక్తం చేసింది. అయితే గతప్రభుత్వం తాత్సారం చేయడం వలన అర్హులైన అభ్యర్థులకు వయస్సు దాటిపోయింది అని పేర్కొంటూ వారికి వయోపరిమితి సడలించి ఉపాధ్యాయ వృత్తికి అవకాశం కల్పించాలని యువజన సమాఖ్య ఎఐవైఎఫ్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సమితి అధ్యక్షుడు రెడ్డి సతీష్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి వై ఉమేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోర్రారు.

25న ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ రాక

విశాలాంధ - పిఠాపురం : గౌరవ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఈ నెల 25న పిఠాపురం నియోజకవర్గం పర్యటన సందర్భంగా అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన ఆయన పాల్గొనున్న ఇతర కార్యక్రమాలకు అనువైన ప్రదేశాలను జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పిఠాపురం ప్రాంతం అభివృద్ధి అథారిటీ (పాడా), బీసీ కార్పొరేషన్, పోలీస్, మున్సిపాలిటీ అధి కారులతో కలిసి పరిశీలించారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట పాడా పీడీ ఏ.చైత్రవర్షిణి, ఏఎస్పీ మానిష్ పాటిల్ దేవరాజ్, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ శ్రీనివాసు, ఏపీఎంఎస్ఐడిసి ఈఈ సీహెచ్ రత్నరాజు, మున్సిపల్ కమిషనర్ కనకారావు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా చింతపల్లి అజయ్

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురం బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా సీనియర్ న్యాయవాది చింతపల్లి ఆజయ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ప్రధాన కార్యదర్శిగా దొమ్మేటి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షునీగా యాలంగి సత్యనారాయణ, పీ వీరభద్ర రావు, కె శశిధర శ్రీరామ్, ఎన్ సిహెచ్ వెంకటేశ్వరరావులు ఎన్నిక య్యారు బార్ అసోసియేషన్ హాల్లో మంగళవారం జరిగిన కార్యవర్గ ఎన్నికల్లో కార్యవర్గ సభ్యులుగా మహ్మద్ అజాం నల్లా ప్రభాకర్, ఎవిఎస్ ప్రసాద్, ఎన్ సీతారామరాజు, కెఎస్‌సిహెచ్ మోహన్, వైవీఎస్ఎస్ఎన్ ప్రసాద్, కళా అబ్బిరెడ్డి, సురేష్, వైవిఎస్ శ్రీనివాసరావు, దాసరి శ్రీలత, పీవి ఆనంద్ ప్రసాద్, సత్యనారాయణ, ఎల్‌బిలు వారిని పలువురు అభినందించారు. అమలాపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొండేపూడి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి వట్టి కూటి గోవిందరావు, రంబల సత్యనారాయణ అభినందించారు.

యుటిఎఫ్ ఉపాధ్యాయుడుని సత్కరించిన ఎంపీపీ

విశాలాంధ్ర - ఏలేశ్వరం : పాఠశాలలో విద్యార్థులను చేర్పించేందుకు వినూత్నంగా కృషి చేస్తున్న తిరుమాలి మండల పరిషత్ పాఠశాల ఉపాధ్యాయుడు యుటిఎఫ్ సీనియర్ నేత టి శ్రీనివాసరావును ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ క్లాస్ రూమ్ ట్రాన్సాక్షన్ ప్రోగ్రాంలో శ్రీనివాసరావు చిన్నపిల్లలు వారి తల్లిదండ్రులను ఆకర్షించేలా వినూత్నంగా పాఠశాలలో వెల్కమ్ బోర్డు తయారు చేసి పలువురిని ఆకర్షించారని అన్నారు. ప్రతి ప్రభుత్వ ఉపాధ్యాయులు శ్రీనివాసరావును ఆదర్శంగా తీసుకుని ప్రభుత్వ పాఠశాలలో హాజరు శాతం పెంచేందుకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పసల సూరిబాబు, గ్రామ సర్పంచ్ సూతి కృష్ణ ప్రసాద్, కూటమి నాయకులు, ఎంపీడీవో కేవీ సూర్యనారాయణ, ఎంఈఓ బి అబ్బాయి, గ్రామ కార్యదర్శి ఉష, హెచ్‌ఎం పీ బాబురావు ఉన్నారు.

కాలి బూడిదయిన క్వారీ లారీ

విశాలాంధ్ర - ఏలేశ్వరం : మండలంలోని తూర్పు లక్ష్మీపురం గ్రామ సమీపంలో మంగళ వారం హైపవర్ విద్యుత్ వైర్లు తగిలి క్వారీ లారీ దగ్ధమయింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకా రం పంట పొలాల్లోకి పుంత రోడ్డు నిర్మాణ నిమి త్తం మట్టి అన్లోడ్ చేసి టిప్పర్ను తిప్పుతుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లు తాకడంతో మంటలు చెలరేగాయి. ప్రమాదాన్ని పసికట్టిన డ్రైవర్ క్లీనర్ దిగి ప్రాణాలను కాపాడుకున్నా లారీ మాత్రం పూర్తిగా దగ్ధమైంది.

ప్రతి ఇంటి మీద సోలార్ ప్యానల్ ఏర్పాటు

- జిల్లాలో పీఎం సూర్య ఘర్ పథకంపై లబ్ధిదారులకు అవగాహన కల్పించాలి
- కలెక్టర్ షణ్మోహన్ సగిలి

విశాలాంధ - సామర్లకోట : జిల్లాలో పీఎం సూర్య ఘర్ పథకం కింద ప్రతి ఇంటి మీద సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసుకునేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, డిఆర్‌డిఏసీఆర్‌పీలకు సూచించారు. మంగళవారం సామర్లకోట టిటిడిసిలో పీఎం సూర్యఘర్‌పై డిఆర్‌డిఏ సిఆర్పిలకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ పిఎం సూర్యఘర్ పథకం ప్రతి ఒక్కరూ తమ ఇంట్లో ఒక కిలో వాట్ సామర్థ్యంతో ఏర్పాటు చేసుకోనే విధంగా చూడాలని అన్నారు. ఒక కిలో వాట్ సామర్థ్యంతో ఏర్పాటు చేసుకొనేందుకు రూ.60,000 ఖర్చు అవుతుందని అందులో 80 శాతం 48 వేల రూపాయలు బ్యాంకు రుణం మం జూరు చేస్తుందని, మిగిలిన రూ.12,000లు స్త్రీ నిధి నుండి మంజూరు చేస్తుందని ఆయన తెలి పారు. పీఎం సూర్య ఘర్ పథకం కింద సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసుకున్న నాలుగు సంవత్సరాలలో బ్యాంకు రుణం పూర్తిగా తీరి పోతుందని, నాలుగు సంవత్సరాల తర్వాత ప్రతినెల 750 రూపాయల విలువైన సోలార్ విద్యుత్తును మనం సొంతంగా తయారు చేసుకుని వినియోగించు కోవచ్చని ఆయన తెలిపారు. సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసుకోవడం ద్వారా విద్యుత్తు వాడకాన్ని తగ్గించి, ప్రకృతి సహజ సిద్దంగా లభించే సోలార్ విద్యుత్ వినియోగం పెంచాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఏపీఈపీడీసీఎల్ సూపరిం టెండెంట్ ఇంజనీర్ జి ప్రసాద్, డీఆర్‌డిఏ పీడీ శ్రీనివాసరావు, విద్యుత్ శాఖ పెద్దాపురం ఈఈ, సీఆర్పీలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

పాలకొల్లులో ఆన్‌లైన్ బెట్టింగ్

- పోలీసుల అదుపులో ఇద్దరు వ్యక్తులు
- అజ్ఞాతంలో వైసీపీ నేత యడ్ల తాతాజీ, నాగేశ్వరరావు
- నరసాపురం డిఎస్పి శ్రీవేద వెల్లడి

విశాలాంధ్ర - పాలకొల్లు : ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహించినా, ఆడినా, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోంటామని నర్సాపురం డిఎస్పి శ్రీ వేద అన్నారు. పాలకొల్లు పట్టణ పోలీస్ స్టేషన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె ఆన్లైన్ బెట్టింగ్ నిర్వహిస్తున్న కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించి ప్రెస్‌నోట్‌ను విడుదల చేశారు. హైదరాబాద్, విశాఖ కేంద్రాలుగా క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకొన్నట్లు డీఎస్పీ తెలిపారు. పాలకొల్లు పట్టణానికి చెందిన వైసీపీ నాయకులు యడ్ల తాతాజీ, యడ్ల నాగేశ్వరరావు ప్రస్తుతం పరారీలో ఉన్నట్టు తమకు సమాచారం ఉందన్నారు. అన్నదమ్ములిద్దరూ గత పదేళ్లుగా బెట్టింగ్ నడుపుతున్నట్టు తెలిపారు. వీరి కోసం రెండు ప్రత్యేక పోలీసు బృందాలను నియమించామన్నారు. ఆదివారం పట్టణంలోని బ్రాడీపేట బైపాస్ రోడ్డు వద్ద గురుకుల పాఠశాల సమీపంలో టి-జంక్షన్ వద్ద ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న ఇద్దరు వ్యక్తులు ఎం.వెంకట్రావు, వై. వెంకట మురళీ కృష్ణను పట్టణ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బెట్టింగ్‌లో పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురానికి చెందిన సాయి, కోటి, అంబేడ్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లికి చెందిన సుబ్రహ్మణ్యం, రాజోలుకు చెందిన హనుమ, మలికిపురానికి చెందిన శ్రీనుతో పాటు పలువురు ఉన్నట్టు తమకు విశ్వసనీయ సమాచారం ఉందని వారిని త్వరలోనే గుర్తించి అరెస్టు చేస్తామనీ డీఎస్పీ శ్రీవేద వెల్లడించారు. నిందితుల నుంచి రెండు ల్యాప్‌టాప్స్, 10 మొబైల్ ఫోన్లు, రూ.33 వేల నగదు, ఒక కారు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. బెట్టింగ్ ముఠా సభ్యులను అదుపులోకి తీసుకున్న పాలకొల్లు పట్టణ సీఐ కె.రజనీకుమార్, ఎస్ఐ ప్రసాద్, సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. వైసీపీ నాయకుడు తాతాజీ ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ ర్యాకెట్టు సూత్రధారిగా పోలీసులు గుర్తించడంతో, ఈ విషయం పాలకొల్లు పట్టణ పరిసర ప్రాంతాలలో సంచలనంగా మారింది. త్వరలోనే కీలక నిందితులు అందరినీ అదుపులోకి తీసుకుంటామని డి.ఎస్.పి శ్రీ వేద స్పష్టం చేశారు.

అవినీతి ప్రభుత్వ అధికారిపై చర్యలు తీసుకోరా?

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : కొయ్యలగూడెం మండలం బోడిగూడెం గ్రామపంచాయతీ పరిధి అంకాల గూడెం గ్రామానికి చెందిన గ్రామస్తులు బోడిగూడెం గ్రామ రెవెన్యూ అధికారిగా పనిచేసిన ఎస్. రాజేశ్వరరావు గ్రామస్తుల వద్ద నుండి పాస్ పుస్తకాలకు, నివాస, కుల ధ్రువీకరణ పత్రాలకు, వివిధ రకాల దరఖాస్తులు చేసుకున్న వారి వద్ద నుండి డబ్బులు ఆశించడంతో జూలై 31వ తేదీ 2024 సంవత్సరంలో అంకాల గూడెం గ్రామంలో నిరసన చేపట్టారు. జిల్లా కలెక్టర్ వారికి రాజేశ్వరరావు అవినీతి ఆరోపణలపై 2024 ఆగస్టు నెల మొదటి వారంలో ఫిర్యాదు చేశారు. కలెక్టర్ కొయ్యలగూడెం తహసీల్దారుకు విచారణ చేయమని ఆదేశాలు జారీ చేయడంతో, రెవెన్యూ సిబ్బంది అంకాల గూడెం గ్రామంలో బాధితులను విచారణ చేయడంతో సహ ఉద్యోగి గిరిజనుడు కావడంతో కుల వివక్షత చూపుతూ గిరిజనుడు కూర్చున్న కుర్చీలో కూర్చోను అనడం ,బాధితుల ఆరోపణలు అన్నీ వాస్తవాలు అని రుజువైందని, తహసీల్దార్ జిల్లా కలెక్టర్, జంగారెడ్డిగూడెం ఆర్డీవోకు నివేదికను పంపారు. నివేదిక అందజేసి తొమ్మిది నెలలు కావస్తున్నప్పటికీ ఇంతవరకు నివేదికపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, అదే నివేదికను సమాచార హక్కు చట్టం ద్వారా , ఫిబ్రవరి 1వ తేదీ 2025వ తేదీన జంగారెడ్డిగూడెం ఆర్డిఓ వారికి తెలియపరిచినా చర్యలు ఎందుకు తీసుకోలేదని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. అదే నివేదికను మార్చి 10వ తేదీ 2025వ సంవత్సరంలో జిల్లా కలెక్టర్ వారికి ప్రజావాణి లో ఫిర్యాదు చేయగా ఇంతవరకు జిల్లా కలెక్టర్, ఆర్డీవో ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం, బాహాటంగా లంచాలు తీసుకుంటున్న ప్రభుత్వ అధికారి అయిన వీఆర్వోను అధికారులు సమర్ధిస్తున్నారనుకోవాలా అని గ్రామస్తులు పేర్కొంటున్నారు. లంచాలు తీసుకుంటున్న వారికి కుటమి ప్రభుత్వం కొమ్ము కాస్తుందా అని అనుకోవాలా, ప్రజావాణిలో ఫిర్యాదులు ఇచ్చినప్పటికీ విలువ లేదా అని మనస్థాపానికి గురవుతున్నామని , తమకు పది రోజులలో న్యాయం జరగకపోతే నిరాహార దీక్ష చేయడానికి అంకాల గూడెం గ్రామ ప్రజలు అంతా సిద్ధంగా ఉన్నామని గ్రామస్తులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రకటన ఇచ్చిన వారిలో మాజీ ఎంపీటీసీ సభ్యులు కునపాము రాజారత్నం, సర్పంచ్ గడ్డియ్య, కె. వీరబాబు, పి శ్రీనివాస్, సిహెచ్ నాగేశ్వరరావు, డి.గణేష్, జె. నాగమణి ఉన్నారు.

బలివేలో నీటి బావి మరమ్మతుకు చర్యలు

విశాలాంధ్ర - ముసునూరు : ముసునూరు మండలంలోని బలివే గ్రామంలో రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఇటీవల మరణించిన కాట్రు గోపాలస్వామి (గురవయ్య) చిత్ర పటానికి రాష్ట్ర మంత్రి కొలుసు పార్ధసారధి పూల మాల వేసి నివాళులు అర్పించి, గోపాలస్వామి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు. అనంతరం గ్రామ సమస్యలను స్ధానికుల నుండి మంత్రి పార్ధసారధి అడిగి తెలుసుకున్నారు. గ్రామం చివరవున్న నీటి బావిని మరమ్మతులు చేయించాలని స్ధానిక గ్రామ ప్రజలు కోరగా తక్షణమే తనసొంత సొమ్ము రూ. 50 వేల కాట్రు రామస్వామికి అందజేసి సదరు నీటి బావి నిర్మాణ బాధ్యతలను మంత్రి పార్ధసారధి అప్పగించారు. దీనితో గ్రామస్ధులు తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు.

పోలవరంలో రాళ్లు, కాంక్రీట్ నాణ్యతను పరీక్షించిన కేంద్ర బృందం

విశాలాంధ్ర - పోలవరం : పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో వినియోగించే కాంక్రీట్, రాళ్ళ నాణ్యతను కేంద్ర బృందాలు పరి శీలిస్తున్నాయి.సెంట్రల్ సాయిల్ అండ్ మెటీరియల్ రీసెర్చ్ స్టేషన్ (సి ఎస్ ఆర్ ఎం ఎస్)కు చెందిన రెండు బృందాలు ఈ నాణ్యత పరీక్షల్లో పాల్గొంటున్నాయి. పోలవరం ప్రాజెక్ట్ లో వినియోగించే కాంక్రీట్,ఆ కాంక్రీట్ మిక్స్ చేసేందుకు వినియోగించే వివిధ సైజుల రాళ్లను ఈ బృందాలు మంగళ వారం తనిఖీ చేశాయి. బట్రస్ డ్యామ్, డి వాల్ నిర్మాణ ప్రాంతం,902 హిల్ ప్రాంతం మొదలైన వాటిని వీరు పరిశీలించారు. ప్రాజెక్ట్ నిర్మాణం లో విని యోగించే కాంక్రీట్,అందులో కలిపే వివిధ రకాల మెటీరియల్స్‌ను నిపుణులు రవి అగర్వాల్, లలిత్ కుమార్ సోలంకి,రాళ్ళను సందీప్ దనోటే పరిశీలించారు. కేంద్ర బృందం వెంట జలవనరుల శాఖ అధికారులు డీ శ్రీనివాస్,ఎం. శ్రీరాం పటేల్, ఆర్ దుర్గాప్రసాద్,ఆర్ వీ చిరంజీవి, వీ జగదీష్,జి సురేంద్ర,జాన్ కరణ్ ఉన్నారు. ఎం ఈఐఎల్‌జి గంగాధర్, డి జీ ఎం మురళి పమ్మి తనిఖీలకు అవసరమైన ఏర్పాట్లు చేశారు.